నవతెలంగాణ
1
మెదక్
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

గంజాయితో పట్టుబడ్డ యువకులు



నవతెలంగాణ-చేర్యాల

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసున్నట్టు సీఐ లక్మిపురం శ్రీను తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్దూరు ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీతో కలిసి సీఐ మాట్లాడారు. పెట్రోలింగ్‌లో భాగంగా చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్, వైకుంఠదామం సమీపంలో ముస్త్యాల గ్రామానికి చెందిన సల్లారి సిద్దిరాములు, చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన నాగిని రాజు, అంజనా పురం రాకేష్‌లు అనుమానాస్పదంగా తిరుగుతున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని తనిఖీ చేశారు. వారి వద్ద 74 గ్రాముల గంజాయి, బంగు అనే వస్తువు, మూడు సెల్ ఫోన్లు దొరికినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. చేర్యాల సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ గంజాయిలాంటి మత్తు పదార్థాలకు పిల్లలు అలవాటు పడకుండా జాగ్రత్త వహించాలని, గంజాయిని నిర్మూలించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

లద్నూర్ విజయ డైరీ పాలక వర్గం ఎన్నిక



నవతెలంగాణ- మద్దూర్: మండలంలోని లద్నూర్ విజయ పాల ఉత్పత్తి సహకార సంఘానికి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్యానెల్ ఘనవిజయం సాధించింది. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో మొత్తం 150 మంది. రైతులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటింగ్ జరిగింది. 150 ఓట్లకు గాను 145 మంది రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి సిద్ధి రాములు, ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఎన్నికల్లో వజ్జల్లా ధనలక్ష్మి, గుత్తి లక్ష్మి, రాపాక జైపాల్ రెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, భూషణమైన రాజు, కర్రె రామచంద్రం, దాసరి మేఘనాథ్ రెడ్డి, దూసకంటి ప్రశాంత్, కర్రే శ్రీనివాసు,లు విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. 9 మంది డైరెక్టర్లకు గాను ఐదుగురు బీఆర్ఎస్ బలపరిచిన డైరెక్టర్లు గెలిచారు.మెజార్టీ డైరెక్టర్లు ప్రత్యేకంగా సమావేశమై విజయ పాల ఉత్పత్తి సహకార చైర్మన్గా రాపాక బుచ్చిరెడ్డి, నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయం సాధించిన చైర్మన్,డైరెక్టర్ లను గ్రామ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, రేబర్తి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నందా శ్రీనివాసు అభినందించారు.

కదం తొక్కిన కార్మిక కర్షక లోకం

- భారీ ర్యాలీలు, సభలు, ధర్నాలు, నిరసనలు
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మె, గ్రామీణ బంద్
- పారిశ్రామిక వాడలో నిలిచిపోయిన ఉత్పత్తి
- బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలపై ప్రతిఘటన





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడేందుకు చేయి చేయి కలుపుదాం..! రాబోయే ఎన్నికల్లో మోడీని ఢిల్లీ గద్దె నుంచి దించుదాం..!! అంటూ కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు నినదించారు. శుక్రవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె, గ్రామీణ బంద్ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జయప్రదమైంది. పట్టణాలు, గ్రామాల్లో వేలాది మంది కార్మికులు సమ్మెలో పాల్గొని కదం తొక్కారు. ర్యాలీలు, సభలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూ సీ, బీఆర్‌టీయూ, హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె, బంద్ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ చేపట్టిన సమ్మెలో ప్రజలు పెద్ద ఎత్తున కదిలారు. వందలాది గ్రామాణాల్లో రైతు, కూలీలు బంద్‌లో పాల్గొన్నారు. పారిశ్రామిక వాడల్లో వేలాది మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో వందలాది పరిశ్రమల్లో ఉత్పత్తులు నిలిచిపోయాయి. వేలాది మంది రోడ్డు మీదికొచ్చి నిరసన వ్యక్తం చేశారు.

మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశమంతటా ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వస్తున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో శుక్రవారం జరిగిన సమ్మె, గ్రామీణ బంద్‌కు అపూర్వ ఆధరణ లభించింది. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు పనుల్ని బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్మిక వర్గం వేలాదిగా ర్యాలీ అయ్యింది. కంపెనీల్లో పనుల్ని బంద్ చేశారు. ఎర్రజెండాలు చేతబూని కదం తొక్కుతూ పదం పాడుతూ ఊరేగింపుగా వచ్చారు. రైతులు, వ్యవసాయ కార్మికులు గ్రామాల్లో ట్రాక్టర్లు, ఆటోల ర్యాలీలు నిర్వహించారు. ట్రేడ్ యూనియన్లు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మె, గ్రామీణ బంద్‌కు వామపక్షాలైన సీపీఐఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ పార్టీలు సైతం సంపూర్ణ మద్దతు పలికారు. విద్యార్థి, యువజన సం ఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సైతం తమ మద్దతు తెలుపుతూ లంచ్ అవర్స్‌లో నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ అయ్యారు. వివిద ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక కర్షక లోకం

దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలో చేపట్టిన సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు కదం తొక్కారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులు ఎర్రజెండాలు చేతబూని బైక్ ర్యాలీ నిర్వహించారు. సమ్మె పోరాటంలో కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు కూడా జతకట్టి విశాల ఐక్య పోరాటాలకు నాంధి పలికారు. సీబీఎల్ నుంచి భారీ ర్యాలీగా వచ్చిన కార్మికులు పీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.మల్లేశం పాల్గొని మాట్లాడారు. తిరిగి వేలాదిగా కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలి వచ్చారు. ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, కంపెనీ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఆయాలు, టీచర్లు, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వచ్చారు. కలెక్టరేట్ ఎదుట బైటాయించి గంటల పాటు ధర్నా నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ విధానాలను ఎండగడుతూ మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బీజేపీ మినహా ఇతర అన్ని రాజకీయ పార్టీల కార్మిక సంఘాలు, పార్టీలు సమ్మె పోరాటంలో కలిసొచ్చాయి. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో వేలాది మంది కార్మికులు కార్మిక భవన్‌కు తరలివచ్చారు. వేలాది మందితో ర్యాలీ, సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మలి కార్జున్ పాల్గొని మాట్లాడారు. జోగిపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట, చేర్యాల, హుస్నాబాద్ వంటి కేంద్రాలతో పాటు అన్ని మండలాల్లోనూ సమ్మె నిర్వహించారు. ర్యాలీలు, నిసనలు తెలిపారు.

సకల జనుల్లో స్పందన

మోడీ పాలనకు వ్యతిరేకంగా సకల జనులు కదిలారు. ముఖ్యంగా పారిశ్రామిక కార్మికులు వేలాదిగా సమ్మెలో పాల్గొన్నారు. 200 కంపెనీలకు పైగా కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో ఉత్పత్తి స్తంభించిపోయింది. సీబీఎల్, మహింద్రా మహింద్రా, తోషిబా, కిర్బీ, పెప్సీ ఇతర కంపెనీల కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీల్లోనూ కార్మికులు పూర్తిగా పనుల్ని బంద్ చేసి సమ్మెలో పాల్గొన్నారు. 1516 గ్రామ పంచాయతీల్లోనూ జీపీ వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. వీరితో పాటు ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న కార్మికులు, మిషన్ భగీరథ, విఓఎలు, హమాలీ కార్మికులు, ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లు, ఓనర్లు స్వచ్ఛంగా సమ్మె చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున బంద్ పాటించారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 400 గ్రామాల్లో వివిద రూపాలోల బంద్ కార్యక్రమాలు జరిగాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ఐక్య వేదిక చేపట్టిన సమ్మె, గ్రామీణ బంద్‌కు యూటీఎఫ్, డీటీఎఫ్ వంటి ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపి లంచ్ అవర్‌లో నిరసన వ్యక్తం చేశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు నేరుగా సమ్మెలోకి వచ్చారు. సంగారెడ్డి పట్టణంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉద్యోగులు సమ్మె చేశారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో టీఎన్జీఓ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేశారు. దుబ్బాకలో ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. నారాయణఖేడ్‌లో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు.

బీజేపీని గద్దె దించుదాం

- కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తున్న మోడీ
- పండించే రైతుకు గిట్టుబాటు ధర దక్కట్లే
- కార్మికులకు శ్రమకు దగ్గ వేతనం ఇవ్వట్లే: చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు సంఘటితమై వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో గద్దె దించే వరకు పోరాడాల్సిన అవసరముందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపు నిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సమ్మె సందర్భంగా పీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్మికులు వేతనాలు, సదుపాయల కోసం కొట్లాడమే కాకుండా దేశ భవిషత్ గురించి కూడా ఆలోచించి పోరాడాలన్నారు. దేశంలో రైతు, కూలీలతో భుజం కలిపి కార్మిక వర్గం కదిలి సమ్మె పోరాటం చేస్తుందన్నారు. దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కట్లేదన్నారు. సంపదను సృష్టిస్తున్న కార్మికులకు శ్రమకు దగ్గ వేతనాలు అందట్లేదన్నారు. మరో పక్క మాత్రం దేశాన్ని కార్పొరేట్ శక్తులు లూటీ చేస్తూ ప్రజల్ని దోచుకుతింటున్నాయన్నారు. ప్రజల రెక్కల కష్టాన్ని బ్యాంకుల్లో దాచుకుంటే దేశంలోని కొద్ది మంది సంపన్నులు రుణాల పేరిట లూటీ చేస్తున్నారని, వారికి లక్షల కోట్ల అప్పుల్ని మాఫీ చేస్తున్న మోడీ ప్రజల గురించి పట్టించుకోలేవట్లేదన్నారు. దేశంలో పంటలు బాగా పండుతున్నా, ఉత్పత్తి బాగా జరుగుతున్నా ధరలు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధరల్ని నియంత్రించకపోవడం వల్లనే కార్పొరేట్ వ్యాపారులు దోపిడి చేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను కేంద్రం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెస్తుందన్నారు. అదే జరిగితే కార్మిక వర్గం ఉనికే ప్రమాదంగా మారుతుందన్నారు. 12 గంటల పని విధానం ఇప్పటికే అనేక చోట్ల అమలవుతుందన్నారు. రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని దెబ్బతీస్తూ మత రాజకీయాలకు పాల్పడుతున్న మోడీని వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరాలని పిలుపు నిచ్చారు. మత పిచ్చిని రెచ్చగొట్టి దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్న బీజేపీ రాబోయే ఎన్నికల్లోనూ మతాన్ని ఆయుధం చేసుకోవాలని చూస్తుందన్నారు. దేశంలో రైతులు బాగుంటేనే దేశం బాగుంటదన్నారు. కూలీలు, రైతులు పోరాటాలు చేస్తున్నా వారి సమస్యల్ని పరిష్కరించడానికి మోడీ సిద్దంగా లేరన్నారు. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శివకుమార్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్‌ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని నిలువరించకపోతే కార్మికులకు రక్షణ ఉండదన్నారు. మోడీని గద్దె దించడం ఒక్కటే మార్గమన్నారు. ఈ సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు జి.జయరాజు, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తొపాజీ అనంత కిషన్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు తుల్జారెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.యాదగిరి, బాగారెడ్డి, ప్రసన్న, రామదాసు, కొండల్‌రెడ్డి, పాల్గొన్నారు.

పోరాటంతోనే హక్కులు సాధ్యం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్



నవతెలంగాణ -జహీరాబాద్

పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామచంద్ర అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, ఆటోలు, బస్‌లు, కార్లతో భారీ ప్రదర్శన నిర్వహించి గంజ్‌లో సభ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను హరిస్తూ మతోన్మాద ఎజెండాతో కార్పొరేట్స్‌కు లాభం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పెంచిన నిత్యవసర సరుకులు ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపు నిచ్చారు. కార్మికులకు పెరిగిన రేట్లకనుగుణంగా కనీస వేతన చట్టం ప్రకారంగా రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్య దర్శి ఎస్.మహిపాల్, వివిధ పరిశ్రమలు రంగాల నాయకులు రాజిరెడ్డి, నర్సయ్య, సందీప్ రెడ్డి, నందమ్మ, సతీష్ చౌహాన్, యశోదమ్మ కామయ్య, పుష్ప ధనరాజ్, తబ్రేజ్ ఎల్లప్ప శోభ సిహెచ్ బక్కన్న రాబర్ట్ గౌరమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెతో ఎరుపెక్కిన రోడ్లు

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల కార్మికులు సమ్మె నోటీసులు విచ్చే విధులు బహిష్కరించడంతో పట్టణంలో భారీ బహిరంగ సభ ర్యాలీ నిర్వహించారు దీంతో పట్టణంలో మొత్తం ఎర్రజెండాలతో ఎరుపెక్కి పోయింది.

పటాన్‌చెరు తహసీల్దార్‌గా రంగారావు




నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నూతన తహసీల్దార్‌గా ఏ.రంగారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కత పనిచేసిన బాస్కర్ నారాయణఖేడ్ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వచ్చిన రంగారెడ్డి నూతన తహసీల్దార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రనజలు తమ సమస్యలను నేరుగా వచ్చి తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు.

కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- వివిధ గ్రామాలలో గ్రామీణ బంధు,నిరసనలు
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు




నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్రంలోని బీజేపీ ప్రభుతం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బందు నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో నిరసనలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడారు 15 మండలంలో 61 గ్రామాలలో నిరసనలు నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చి 10 సంవత్సరాలైనా కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజల సమస్యలు పరిష్కరించ లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల రూపాయలు అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ధరలు తగ్గిస్తాం, రైతులను ధనవంతుల ను చేస్తామని హామీ ఇచ్చి 10 సంవత్సరాలైనా నేటికీ అతి గతి లేదన్నారు. హామీలను తుంగలో తొక్కడంతో మళ్లీ రైతాంగం ఢిల్లీలో నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదల కోసం గ్రామీణ ఉపాధి చట్టాన్ని తెస్తే మోడీ ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వర్యం చేస్తూ కూలీలకు ఉపాధి లేకుండా నిధులు తగ్గించి వ్యవసాయ కూలీల పొట్టగొడుతుందన్నారు. ధరలు విపరీతంగా పెంచి యావత్ ప్రజానీకం నడ్డి విడిచిందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో నీలం మధు చేరడంతో కార్యకర్తల్లో నూతనొ త్తేజం

- నీలం మధు ముదిరాజ్‌కు ఘన సన్మానం




నవతెలంగాణ -పటాన్ చెరు

కాంగ్రెస్ పార్టీలో నీలం మధు చేరడంతో ఇటు కార్యకర్తల్లో అటు అభిమానుల్లో నూతనొ త్తేజం ఉరకలేస్తుంది. శుక్రవారం మండలంలోని చిట్కుల్ గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో ముదిరాజ్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మధును ఘనంగా సన్మానించారు.నీలం మధు చేరికతో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజం వచ్చినట్లయితే తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎప్పటినుంచో ఉన్నారని వారందరినీ కలుపుకొని పోయే దిశగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు నా వెంట ఉండి నిలిచిన అనుచరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు. మన ప్రభుత్వమే ఉందని ఎవరికి ఏ సహాయం కావాలన్నా వారికి చేసేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికే కొన్ని అమలు చేశారని త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తారని తెలిపారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మన ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఢిల్లీలో రైతులపై దాడి దుర్మార్గం
- నల్ల చట్టాలు రద్దు చేయాలని డిమాండ్
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం కిసాన్ సంయుక్త మార్చ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రైతు బజార్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథం కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతన్న ఆదుకోవాలని అన్నారు .రైతుల పైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తువేయాలని రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. దేశ ప్రజలందరికీ అన్నం పెడుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేయడం సరైనది కాదని అన్నారు. తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరిపి రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కార్పొరేట్ కంపెనీల కు 15 లక్షల కోట్ల సబ్సిడీని ఇస్తున్న మోడీ రైతు రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని విమర్శించారు. ఆహార సబ్సిడీ కి, ఎరువులు కు ఉపాధి హామీ నిధులు తగ్గించారని అన్నారు. సంపద సృష్టించిన కార్మికుల కు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని కల్పించాలని కోరారు. దేశంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం రంగం ను కాపాడాలని అన్నారు. నిరసన కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహారెడ్డి,నాయకులు కృష్ణ మహేష్ రైతులు, పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్ సూర్య ప్రకాష్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్ఓ జె.కాశీనాథ్, పోలీసు శాఖ తరపున అదనపు డీసీపీ మల్లారెడ్డి, పోస్టల్ అధికారి శ్రీనివాస్, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మహేష్ కుమార్, ఆర్టీసీ సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కమిటీ హై పవర్ కమిటీ మెంబర్ మంగరాజు, డీఈసీ మెంబర్లు భూపాల్‌రాజు, దేవస్వామి, సీహెచ్ శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా జనరల్, వొకేషనల్ గ్రూపులకు చెందిన 20949 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, వీరిలో 9831 మంది మొదటి సంవత్సరం, 11118 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.. పరీక్షలకు సంబంధించి జిల్లాలో ప్రభుత్వ ప్రయివేటు పరిధిలోని 44 కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేర్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం, జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాల నుంచి జిల్లా డీఆర్‌డీసీకి తరలించే విషయంలో పోస్టల్ శాఖ, పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని పరీక్ష కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్ల నియామకంలో ఉపాధ్యాయులను కేటాయించి పరీక్షల నిర్వహణకు సహకరించే విధంగా విద్యాశాఖ తమ పూర్తి సహకారాలు అందించనున్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి... లేకపోతే ఆత్మహత్యలే శరణ్యం



నవతెలంగాణ-దుబ్బాక

ఆటో కార్మికులను ఆదుకోవాలని లేకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని దుబ్బాక మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎల్లారం చంద్రశేఖర్, అధ్యక్షులు మండల నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండున్నర నెలలుగా తమకు గిరాకీ లేక తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. రాష్ట్ర ఆటో యూనియన్ పిలుపు మేరకు కాంగ్రెస్ సర్కార్ తీరును నిరసిస్తూ శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట ఆటో బందును పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోల్లో జనాలు ఎక్కకపోవడంతో తమ కుటుంబాలు పస్తులు వెల్లదీస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఆటోలు నడిపితేనే ఈఎంఐలు కట్టడం, నిత్యవసరాలు, ఇల్లు గడుస్తుందన్నారు. ఆటో కార్మికుల పొట్ట కొట్టవద్దని ఆర్థిక చేయూత నిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల ఆటో డ్రైవర్లు శెట్టి నర్సింలు, నయీమ్, సుమన్ రెడ్డి, నాగభూషణం గౌడ్,కృష్ణ,బాబా, అనిల్, శ్రీను, మధు, కార్తీక్ పలువురున్నారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని సస్పెండ్ చేయాలని విధులు బహిష్కరణ

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

అదనపు శానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని, విజయబాబు తిన్నదంతా కక్కిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి అన్నారు. విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించాలని శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా ఎం. యాదగిరి మాట్లాడుతూ అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబును ఉద్యోగం నుంచి తొలగించాలని అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం కోసం లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు లంచం తీసుకొని వేరే వారికి ఉద్యోగం అప్పనంగా అప్పజెబుతున్న అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుండి వెంటనే సస్పెండ్ చేయాలని పభుత్వానికి డిమాండ్ చేశారు. మున్సిపల్ చట్టం ప్రకారం కార్మికులను తొలగిస్తే వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పెట్టుకోవాలని చట్టం చెబుతున్నా ఆయన మాత్రం ఇష్టానుసారంగా అక్రమంగా తొలగిస్తూ వారి స్థానంలో విజయబాబు బామ్మర్దిని, కుటుంబ సభ్యులను నల్లగొండ నుంచి తెచ్చుకొని ఇక్కడ ఉద్యోగం చేయిస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, సువర్ణ, జనార్ధన్, నర్సింలు, దుర్గయ్య, సంగీత, సుగుణమ్మ, లక్ష్మీనారాయణ, యాదయ్య, శ్రీనివాస్, యాదగిరి, పవన్, సురేందర్, నరసమ్మ, రాజేష్, సురేష్, నర్సింలు, ప్రశాంత్, అమృతమ్మ పాల్గొన్నారు.

ఎఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన ఆరేటి సంజీవరావు



నవతెలంగాణ-సంగారెడ్డిఫ సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీగా ఆరేటి సంజీవరావు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. సంజీవరావు1995 బ్యాచ్ కు చెందిన ఎస్ఐ. గత సంవత్సరం జూన్‌లో అదనపు ఎస్పీగా ప్రమోషన్ పొంది, ఇంటలిజెన్స్ విభాగంలో సేవలందించారు. సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా బదిలీ పై వచ్చి భాధ్యతలు చేపట్టారు.

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి


- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- రాయపోల్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యా అధికారి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాయపోల్ మండల పరిధిలోని మంతూర్, రాయపోల్ ప్రాథమిక పాఠశాలలు, అనాజిపూర్, రాయపోల్, రాంసాగర్, రామారం ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల తనిఖీల్లో భాగంగా పదో తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం బాగా చదివి ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని పాఠశాలలో అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించానన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సమ్మ, మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సిఆర్పిలు స్వామి గౌడ్, ఎల్లా గౌడ్, కుమారస్వామి పాల్గొన్నారు.

కార్మిక, రైతాంగ వ్యతిరేకి మోడీని గద్దె దించాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతూ కార్మిక, రైతు, ఉద్యోగులు, కూలీల వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. శుక్రవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మతతత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త కార్మిక సమ్మె 600 పైగా ఉన్న రైతు సంఘాలు సంవత్సరం పాటు పోరాటం చేస్తే ప్రధాని మోడీ తప్పయింది అని చెప్పి వారికి ఇచ్చిన హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా నాయకులు వేణుగోపాల్ రంగారెడ్డి, బాల లక్ష్మీ, నర్సింలు, ఏఐటీయూసీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పోశయ్య, కార్మిక సంఘాల నాయకులు యాదగిరి, కుమార్, ఎల్లయ్య స్వామి, కనకవ్వ, బాబు, మల్లేశం, దశరథ్, నగేష్, బాబురావు, వెంకటేష్, శ్రీనివాసు, పోశయ్య, సాజిద్, కుమార్ ,సురేందర్, దుర్గారెడ్డి, రాములు, కనుకయ్య, నరసింహులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- ఆటో యూనియన్ అధ్యక్షుడు వేణుపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ వి వేణు పాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ బొమ్మ సెంటర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితం చేయడంతో ఆటో కార్మికులకు పూటగ డవని పరిస్థితిల్లో,చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని ఢిల్లీ, ముంబై తరహా ఎలక్ట్రికల్ ఆటోలను ప్రభుత్వమే మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ కృష్ణారెడ్డి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

2

శనివారం | 17 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఓడిఎఫ్‌లో బంద్ విజయవంతం





నవతెలంగాణ-కంది

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల 7 ఏడు పాయింట్ చార్టర్ ఆఫ్ డిమాండ్ సాధనకై శుక్రవారం దేశవ్యాప్తంగా ధర్నా నిర్వహించారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని ఓఎఫ్సీతఈయు/ఏఐడీఈఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని న్యూ పింఛన్ స్కీం రద్దు చేయాలని, ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని కార్మిక చట్టాల సవరణ ఆపాలని డిమాండ్ చేశారు. పే కమిషన్ అమలు చేయాలని, ఫ్రీజ్ చేసిన పద్దెనిమిది నెలల డిఏను విడుదల చేయాలని కోరారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కార్పొరేటీకరణ ఆపాలని, పూర్తిస్థాయి వర్క్‌లోడ్ కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫౌండ్రి గేటు వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎఫ్‌సిఇ యూ అధ్యక్షులు మల్లేశం, జనరల్ సెక్రెటరీ నర్సింలు, జెసిఎం మెంబర్ మల్లేశం, జేసిఎంఐ వి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలి

- మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్.



నవతెలంగాణ-సదాశివపేట

కార్మిక వర్గానికి కనీస వేతనం రూ.26 నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సదాశివపేటలో అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ మీదుగా సుభాష్ రోడ్, గాంధీచౌక్, శాస్త్రి రోడ్డు మీద బస్టాండ్ దగ్గర వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమ్మె సందర్భంగా సదాశివపేటలో కొన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించారు. అంగన్వాడి, ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ వివోఏలు ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ ఆటో డ్రైవర్స్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా కార్మిక రైతు కూలీల సమస్యలు పరిష్కరించడం లేదని, అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారుచేస్తుందని ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమం సదాశివపేటలో సక్సెస్ అయిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు, రాజు, కృష్ణమూర్తి, మల్లేశం, శ్రీనివాస్, సంజీవులు, రవికుమార్, నాగరాజ్, అంజయ్య, మల్లేష్, వివిధ అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ వివిధ పెట్ పెన్నర్ , ఎంఆర్ఎఫ్ , బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మోడీ విధానాలపై పెల్లుబికిన ఆగ్రహం

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన, రాస్తారోకో



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారంలో సీఐటీయూ, ఐఎన్టీయూసీ, టీఆర్ఎస్ కె.వి సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర భారీ నిరసన, రాస్తారోకో చేపట్టారు. మోడీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు వరప్రసాద్ రెడ్డి, కే రాజయ్య, లక్ష్మారెడ్డి, వేణుపాల్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ మోడీని వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు, మోడీ పాలనలో ధరలు ఆకాశాన్నంటాయన్నారు. ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. సామాన్యుల బాధలు మోడీకి పట్టవన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుందని, ఆత్మహత్యలు బాగా పెరిగాయని, ప్రభుత్వ రంగాన్ని మొత్తం ధ్వంసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. మోడీ కార్మికులకు, ప్రజలకు అనుకూలంగా లేరని పెట్టుబడుదారులకే అనుకూలంగా ఉన్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సురేందర్ రెడ్డి, ముత్యాలు, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సునీత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రారంభమైన దర్గా జాతర



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో శుక్రవారం న్యాల్‌కల్ 357 ఉరేసే షరీఫ్ హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా జాతర ప్రారంభమైంది. 16 నుంచి 23 తేదీ వరకు జాతర జరగనున్నద ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సిద్ధం చేశారు. శుక్రవారం న్యాల్‌కల్ నుం చి మాలి పటేల్ సర్కార్ గంధం, 17న న్యాల్‌కల్, ఝరాసంగం, రాయికోడ్ మ ండలాలనుంచి గంధం ఊరేగింపు, 18న కూరగాయల సంత, 19న వివిధ గ్రామాల నుంచి గంధం తీయుట, 20న అంతరాష్ట్ర కుస్తీ పోటీలు జరగనున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర , తెలంగాణ , రాష్ట్రాల నుంచి కుస్తీ పోటీలో పాల్గొననున్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంజి రెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్ వైస్ టోర్నమెంట్ 16 నుంచి 19 వరకు సూర్యాపేటలో జరిగే పోటీలలో సంగారెడ్డి జిల్లా నుంచి ఎన్నికైన 12 మంది బాలికల టీమ్‌కు బొల్లారం పబ్లిక్ స్కూల్‌లో 9 వ తరగతి చదువుతున్న ప్రీతీ యాదవ్ ఎన్నికయ్యారు. వెలిమల మోడల్ స్కూల్‌లో శిక్షణ పొంది సూర్యాపేటలో జరిగే టోర్నమెంట్‌కు వెళ్తున్న ప్రీతిని అనిల్‌కుమార్ రెడ్డి సన్మానించి, రూజ 5000/-లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ ప్రభు, కోచ్ విజయ్ రాజు, శ్రీ వాగ్దేవి కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రీతికి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ ఎంపిటిసి-1 బ్యాగారి లక్ష్మి, మేడిపల్లి పాపయ్య, బీఆర్ఎస్ నుంచి పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. గత పాలకుల పెత్తందారీ పోకడల వ్యవస్థ నచ్చకనే పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ నామోషీగా భావించకుండా త్వరగా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి, ఎంపిటిసి సురభి నాగేందర్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మద్ది ప్రతాపరెడ్డి, బ్యాగరి బాలకృష్ణ, గోకరి జయశంకర్ గౌడ్, దర్గా వీరేష్, నాగేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖాజిపల్లిలో సిఐటియు బైక్ ర్యాలీ



నవతెలంగాణ-జిన్నారం

దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జిన్నారం మండలం ఖాజీపల్లి పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం సిఐటియు శ్రేణులు, కార్మిక వర్గాలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య, భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని, లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను రక్షిస్తూ, ప్రైవేట్ విధానాలు విరమించాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయడంతో పాటు, కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. ప్రజా పోరాటాలు కార్మికుల సంక్షేమం , కార్మికులకు కనీస వేతన చట్టాల అమలు తదితర అంశాలపై సిఐటియు నిరంతర పోరాటం సాగిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సత్తయ్య సిఐటియు శ్రేణులు ,కార్మిక వర్గాలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం తప్పదు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్





నవతెలంగాణ-పటాన్‌చెరు

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా సంయుక్త సంఘాల అధ్వర్యంలో జరిగిన సమ్మె, గ్రామీణ బంద్‌ను పురస్కరించుకొని పటాన్‌చెరులోని శ్రామిక భవన్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తి అయినా రైతాంగ, కార్మికుల, ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. బీజేపీ అధికారం లోకి వస్తే 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. బీజేపీ నరేంద్రమోడీ విధానాల వలన కార్పొరేట్ శక్తుల లాభాలు విపరీతంగా పెరిగాయన్నారు. నల్ల ధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చి పోయారన్నారు.అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, 4లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 12 గంటల పని రోజులను అమలులోకి తెచ్చిందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతాంగంకు గిట్టుబాటు ధర కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల మధ్యన మతాలు, కులాల పేరుతో ప్రజలను రెచ్చ కొట్టడం దారుణమన్నారు. అనేక హామీలతో మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తుందని అందుకోసం వచ్చే ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగా రెడ్డి, ఎండి వాజిద్ అలీ, బి.నాగేశ్వరరావు, పరిశ్రమ కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మున్సిపల్,గ్రామ పంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- జోగిపేటలో భారీ ర్యాలీ
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు





నవతెలంగాణ-జోగిపేట

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జీ. సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌లో భాగంగా స్థానిక మార్కెట్ యార్డు నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుంది తప్ప పేదలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాల అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 10 సంవత్సర కాలంలో కార్మికులకు, ప్రజలకు, రైతులకు చేసిందేమీ లేదన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు, ధరల తగ్గింపు, విదేశాల్లో దాచిపెట్టిన నల్లధనం తెచ్చి పేద ప్రజల అకౌంట్లో రూ. 15 లక్షలు జమ చేస్తామన్న మాట పది సంవత్సరాల్లో ఏమైందని మోడీని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమాన్ని మరిచి పోరాడి సాధించుకున్న చట్టాలను గురించి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిన మోడీకి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రైతులకు సబ్సిడీ ఇవ్వకుండా గిట్టుబాటు ధర కల్పించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వర్యం చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, పుల్కల్ సిఐటియు కార్యదర్శి నాగభూషణం, కేవీపీఎస్ జిల్లా నాయకులు అశోక్, ఆయా రంగాల నాయకులు సురేష్, శివకుమార్, మల్లయ్య, ఇందిరా, శేకమ్మ, యశోద,

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- గీతం అంతర్జాతీయ సదస్సులో స్పష్టీకరించిన వక్తలు
- ఘనంగా ప్రారంభోత్సవం





నవతెలంగాణ-పటాన్‌చెరు

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉంటుందని, అందరూ తమవంతు సామాజిక బాధ్యతగా పర్యావరణ హిత చర్యలు చేపట్టాలని వక్తలు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లోని అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలో 'పర్యావరణ, సామాజిక, పాలనలో సమకాలీన సమస్యలు' (ఈఎస్జీ) అనే అంశంపై శుక్రవారం రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలతో ఘనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఎస్‌డీసీ), నాబార్డుల సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా నాబార్డు జనరల్ మేనేజర్ పీ.టీ.ఉష, అరబిందో ఫార్మా సలహాదారు డాక్టర్ జేవీఎస్ రెడ్డిలు పాల్గొనగా, ఐఎస్‌డీసీ కార్యనిర్వాహక డైరెక్టర్ తెరెసా జాకబ్స్ కీలకోపన్యాసం చేశారు. ఈఎస్జీ సమకాలీన స్వభావాన్ని, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను ఉష ప్రస్తావించడంతో పాటు గ్రామీణ ప్రాంతాలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్వయం సమృద్ధి కోసం నాబార్డు చేపడుతున్న పలు పథకాలను ఆమె ఏకరువు పెట్టారు. ఈఎస్జీపై తన ఆలోచనలను జేడీఎస్ రెడ్డి సదస్యులతో పంచుకోవడంతో పాటు అన్ని పరిశ్రమలలో సుస్థిరత ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. అరబిందో ఫార్మా పరిశ్రమలో చేపడుతున్న పర్యావరణ హిత కార్యక్రమాలు, సౌర విద్యుత్ వినియోగం వంటి పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ ప్రాకృతిక వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారని, ఈ భూమిని కాపాడుకోవడానికి అంతా తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈఎస్జీలో వ్యక్తిగత బాధ్యత, పాలనా సూత్రాల శక్తిని తనదైన శైలిలో తెరెసా జాకబ్స్ వివరించారు. ప్రతి పౌరుడూ తన సామాజిక బాధ్యతలో భాగంగా పర్యావరణ హిత కార్యకలాపాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ వ్యూహాలు, పెట్టుబడి నిర్ణయాలు, సామాజిక పురోగతిలో ఈ ఎస్జీకి పెరుగుతున్న ప్రాముఖ్యతలను గీతం బీ-స్కూల్ ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా నొక్కి చెప్పారు. ఈ రంగంలోని సవాళ్లు, అవకాశాలపై అర్థవంతమైన చర్చ, విభిన్న దృక్కోణాలను ఆవిష్కరించడం కోసం ఈ వేదికను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వాహకుడు డాక్టర్ జీఆర్కే ప్రసాద్ వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. శనివారం వరకు కొనసాగనున్న ఈ సదస్సులో భాగంగా, ఈఎస్జీపై చర్చాగోష్ఠులు, నిపుణులతో ప్రసంగాలను కూడా నిర్వహిస్తున్నారు.

నిరుద్యోగ వలసల నివారణకు పరిశ్రమలు స్థాపించాలి

- ఇరిగేషన్ ప్రాజెక్టులు మరిన్ని నిధులు కేటాయించాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ ప్రాంతంలో సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సంజీవరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయ ణఖేడ్ నియోజకవర్గం కర్ణాటక మహారాష్ట్ర బార్డర్ ప్రాంతంలో ఉంటుందని, చాలా వెనుకబడిన ప్రాంతం కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు అభివృద్ధి జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వ పాలకులు అనేక హామీలు ఇచ్చారు కానీ ఇప్పటివరకు నెరవేర్చలేదని అభివృద్ధి జరుగలేదన్నారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక గిరిజనులు ఉన్న ప్రాంతం నర్సాపూర్ తర్వాత నారాయణఖేడ్ ఉందన్నారు. ఉపాధి లేక బీదర్ మహారాష్ట్ర పటాన్చెరు వలసలు వెళ్తున్నారని అసెంబ్లీలో లేవనెత్తారు. 50 వేల ఓటర్లు బయటనే వరుసలు వెళ్తున్నారన్నారు. వలసల నివారణకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్లలో వలసలు నివారణ చేస్తామని చెప్పి ఇప్పటివరకు నివారణ చర్యలు తీసుకోలేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు 180 కోట్లతో నిధులు కేటాయించి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చశారన్నారు. గత ప్రభుత్వం 200 కోట్లు కేటాయించి పనులు చేపట్టలేకపోయిందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆయకట్టు పెంచే విధంగా చెరువులు నింపే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. విద్యారంగంలో వెనుకబడి ఉంది పీజీ కాలేజ్ మహిళ పాలిటెక్నిక్ కాలేజ్ ఐటిఐ కాలేజ్ కావాలని కోరారు. కొత్త జిల్లా ప్రకారం డీఎస్సీ ఉద్యోగాలు వేయాలని నారాయణఖేడ్ ప్రాంతంలో ఎక్కువ ఖాళీ టీచర్ పోస్టులు ఉన్నాయన్నారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్లలో ఖాళీ పోస్టులు ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని కోరారు. పెద్ద శంకరంపేట మెదక్ జిల్లాలో ఉందని, ఆ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలోకి మార్చాలని కోరారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- పట్టణంలో కదం తొక్కిన కార్మిక లోకం
- జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని, హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ సంఘాల కార్మికులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీతో కదం తొక్కారు. సాయిబాబా ఫంక్షన్ హాల్, శివాజీ విగ్రహం నుండి భారీ ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత ఆర్డిఓ ఆఫీస్ వద్ద జరిగిన సభలో అతిమేల మాణిక్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులు దేశ రాజధాని ఢిల్లీలో రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలని గతంలో జరిగిన పోరాటాల సందర్భంగా మోడీ హామీలు అమలు చేయాలని నేడు మళ్ళీ రైతులు పోరాట బాట పట్టారన్నారు. రైతు పోరాటాన్ని తీవ్ర నిర్బంధంతో అణిచివేస్తుందన్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కులను కాలురాస్తుందన్నారు. కార్మిక, రైతుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, మోడీ హటావో.. దేశ్ బచావో.. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బాబురావు, నాయకులు అరుణ్, కాన్షిరాం, సంతోష్, మోషప్పలతో పాటు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, సంగారెడ్డి మునీర్ రాజు అంగన్వాడి యూనియన్ నాయకులు నాగేశ్వరి, శాంతమ్మ వీణా కుమారి, విద్యావతి మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు ఏసు సుధాకర్, వివిధ సంఘాలు అంగన్వాడీ ఆశా మున్సిపల్ గ్రామ పంచాయతీ ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మత రాజకీయాలను తిప్పి కొట్టాలి

- నియంత పాలన ఓడించాలి
- ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి
- లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

కేంద్ర కార్మిక సంఘాలు, వివిధ ఫెడరేషన్లు, రైతు సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపుమేరకు బొల్లారంలో సిఐటియు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య హాజరై మాట్లాడారు. మోడీ కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తేవడం జరిగిందని, వీటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు. మత రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ఏ దేశంలో కూడా మత రాజకీయాలు చేసిన చోట అభివృద్ధి లేదని, ఉగ్రవాదమే ఉందన్నారు, మత రాజకీయాలు ఉన్నచోట పేదరికం, ఆత్మహత్యలు, నిరుద్యోగము, ఉగ్రవాదం ఉంటాయన్నారు, మూడోసారి మోడీ గనుక అధికారంలోకి వస్తే ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉండదని, రాజ్యాంగం ఉండదన్నారు, అందుకే మోడీ విధానాలను కార్మికులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, హుస్సేన్, నరసింహ గౌడ్, సురేందర్ రెడ్డి, ముత్యాలు, అనిత, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమే



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో బదిలీ చేసింది. రెండు రోజుల క్రితం జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ ఐజి ఆఫీసుకు బదిలీ అయ్యారు. రూరల్ సీఐ వెంకటేష్ బదిలీ కావడంతో వారిని గంగ్వార్ గ్రామం వద్ద యువకులు నాయకులు శాలువా పూలమాలలతో సన్మానించారు. ప్రజలకు చేసిన సేవలతోనే గుర్తింపు ఉంటుందన్నారు. సన్మానం చేసిన వారిలో న్యామత బాద్ శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్ రెడ్డి, సందీప్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట



బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి కార్మిక హక్కులను కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ అన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా శుక్రవారం సదాశివపేట ఎంఆర్ఎఫ్ దగ్గర ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడానికి యత్నిస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తుంది. అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం పెట్టుబడుదాలకు అనుకూలంగా చట్టాలు తయారుచేస్తుందన్నారు. 8 గంటల పని విధానంలో పన్నెండు గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది. కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదు. చాలా సంవ త్సరాల నుంచి కనీస వేతనాలు పెంచడం లేదు. బిజెపి ప్రభు త్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఎంఆర్ఎఫ్ నాయకులు నర్సింలు, కృష్ణమూర్తి, రాజు, హరి, సంతోష్, మల్లేష్, మహేష్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి
నవతెలంగాణ-మనోహరాబాద్



కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు శుక్రవారం అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని తూప్రాన్ ఆర్డిఓకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) అనుబంధ ప్రధాన కార్యదర్శి రవీంద్ర ప్రసాద్, అడ్వైజర్ స్వామి, హనుమంతు ఇతర కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.



మండల కేంద్రంలోని రాధా స్టీల్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. మెస్సర్స్ రాధా స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రతిపాదనలో ఎంఎస్ బిల్లెట్స్ 4,26,465 టన్నుల నుండి 11,11,360 టన్నుల వరకు, రోలింగ్ మిల్ టిఎంటి 4,16000 టన్నుల నుంచి 11,11360 టన్నుల వరకు ఉత్పత్తిని పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ ప్రజలు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదన కలెక్టర్ రమేష్ కుమార్, పీసీబి ఈఈ కుమార్ పాత్రు, రెవెన్యూ డివిజనల్ అధికారి అంబాదాస్, తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో, గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ సక్సెస్

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం, జిల్లా కార్యదర్శి బసవరాజు
- మెదక్ జిల్లా కేంద్రంలో ర్యాలీ, సభ





నవతెలంగాణ-మెదక్

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ, కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ సక్సెస్ అయ్యింది. మెదక్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుంచి పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం, జిల్లా కార్యదర్శి బి. బసవరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యలను పరిష్కరించిన పరిస్థితులు లేవన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలన్నారు. కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నాలుగు రకాల లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికులపై పని ఒత్తిడి పెంచుతూ 12 గంటల పని దినాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు చట్టం చేసిందన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఐకెపి ఫీల్డ్ అసిస్టెంట్, కస్తూర్బా ఎస్ఆర్హెచ్ఎం లాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీసం వేతనాలు చెల్లించడం లేదన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ను వెంటనే రద్దు చేయాలన్నారు. గ్యారంటీలతో కూడిన అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం అమలు చేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపజేసి 14 రకాల వస్తువులను చేర్చి దాని పరిధిని విస్తరింప చేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం ఎఫ్ఆర్ఏను కఠినంగా అమలుచేసి అటవీ మైనింగ్ చట్టాలకు సవరణలు నిబంధనలు ఉపసంహరించాలని తెలిపారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. పేదలను కొట్టి సంపన్నులకు అధిక లాభాలు దోచిపెడుతుందని మండిపడ్డారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని తెలిపారు. కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్డ్ పరిశ్రమలకు వెంటనే కనీస వేతన జీవోలు ప్రకటించి అమలు చేయాలన్నారు. ప్రశ్నించే ప్రజా ఉద్యమకారులపై బీజేపీ ప్రభుత్వం ఉపా చట్టాన్ని ప్రయోగిస్తూ కేసులు, జైల్లో పెడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరిని వీడి ప్రజా కార్మిక రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి ఉద్యోగులు హెల్పర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ కార్మికులు, ఆటో కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, పశుమిత్ర కార్మికులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం అఖిలపక్ష కార్మిక సంఘాలతో కలిసి సిఐటియు మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో సిఐటియు జెండాలు పట్టుకొని ప్రధాన వీధుల గుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తిరిగారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున కార్మిక సంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి గౌరీ మాట్లాడారు. కార్మికులు విధులను బహిష్కరించి దుకాణాలు బందు చేయించి స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. కార్మికులకు రైతులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. కార్మికుల వర్గానికి పార్లమెంటు చట్టసభలో అనుకూలంగా సవరణలు చేసి చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతంగానికి పెట్టుబడి సాయంగా 50% కలుపుకొని మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వందరోజుల పని దినాన్ని 200 రోజుల పని దినాలకు పెంచాలని కోరారు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.







నవ తెలంగాణ-నర్సాపూర్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నర్సాపూర్‌లో శుక్రవారం సమ్మె విజయవంతమైంది. సమ్మెలో భాగంగా వివిధ రంగాల కార్మికులు నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు అన్నపూర్ణ, రమేష్, అశోక్, రాములు, నర్సింలు, రామచందర్, పుష్ప, వరలక్ష్మి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో....

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శివంపేట మండలంలో నిర్వహించిన సమ్మె శుక్రవారం విజయవంతమైంది. సమ్మెలో భాగంగా వివిధ రంగాల కార్మికులు శివంపేట పట్టణంలోని తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అదేవిధంగా శభాష్ పల్లి శివారులో గల సుగుణ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తున్న కార్మికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ పరిశ్రమలను మూయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు విజయలక్ష్మి, సువర్ణ , సుగుణ పౌల్ట్రీ ఫామ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, కార్మికులు శేఖర్, ఇంద్రేష్, శివశంకర్, రేణుక, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం
నవ తెలంగాణ-హవేలీఘనాపూర్



కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, కేంద్రం వ్యతిరేక విధానాలను విడనాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక, కర్షక సంయుక్త కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక పేద ప్రజలపై ధరలు పెంచుతూ హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ సంస్థలకు రాయితీ రూ.80 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. దేశంలో ఉన్న 140 కోట్ల మంది పేదలకు పెట్టిన బడ్జెట్లో సంపన్నులకే మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కార్మికులకు అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా నాయకురాలు దుర్గ, ఆటో యూనియన్ జిల్లా నాయకుడు ప్రభాకర్, గ్రామపంచాయతీ నాయకుడు ప్రవీణ్, అంగన్వాడి నాయకురాలు యశోద, లక్ష్మి, రజిత, ఆశ వర్కర్ల నాయకురాలు సావిత్రి, సునీత,స్వప్న హమాలి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కొద్దిపాటిగా ఆలోచిస్తే ఆపదల నుంచి బయటపడవచ్చు

నవ తెలంగాణ-టేక్మాల్



అప్రమత్తంగా ఉండి ఆలోచిస్తే ప్రమాదాల నుంచి బయటపడవచ్చని జాతీయ విపత్తుల పరిరక్షణ బృందం కమాండర్ మన్మోహన్ యాదవ్ అన్నారు. శుక్రవారం టేక్మాల్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పదవ బెటాలియన్ ఎన్డిఆర్ఎఫ్ బృందం వారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షి ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. అగ్ని ప్రమాదం, భూకంపాలు జరిగినప్పుడు, తుఫాను ప్రభావ ప్రాంతాలలో, ప్రమాదవశాత్తు నీటి గుంటలలో మునిగిపోయినప్పుడు ప్రాణాలు ఎలా కాపాడాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ప్రమాదంలో క్షతగాత్రులను కాపాడి వాళ్లను ప్రథమ చికిత్స కేంద్రాలకు ఎలా తరలించాలో చెప్పారు. అందుబాటులో ఉన్న వస్తువులను రవాణా సామాగ్రి కోసం ఎలా ఉపయోగించుకోవాలో చెప్పారు. ఆపద సమయంలో ప్రాణాలు కాపాడుకుంటే ఆసుపత్రులలో చేర్చుకొని హాయిగా జీవించవచ్చన్నారు. ఆత్మరక్షణ కోసం చేపట్టాల్సిన చిట్కాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ తహసిల్దార్ కృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో రియాజుద్దీన్, ఎంపీపీ చింత స్వప్న రవి, ఆర్ఐ సాయి శ్రీకాంత్, వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఎస్ఐ దయానంద్, ఎన్డిఆర్ఎఫ్ ఎస్ఐ మదిలేటి, జగదీష్, లోకేష్ ఆచారి, మురగ వేలు, 8 మంది సభ్యులు పాల్గొన్నారు

గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ
నవతెలంగాణ -వెల్దుర్తి



మండల కేంద్రంలో శాఖ గ్రంథాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండేళ్ల క్రితమే వెల్దుర్తి గ్రామపంచాయతీ వారు ప్రాథమికోన్నత పాఠశాలకు ఎదురుగా గల 566 గజాల ఖాళీ స్థలం ఉందన్నారు. ఆ స్థలంలో శాఖ గ్రంథాల భవన నిర్మాణానికి కేటాయించిన జిల్లా గ్రంథాలయ సంస్థ పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని వంశీకృష్ణ తెలిపారు. ఈ స్థలంపై పూర్తి హక్కు జిల్లా గ్రంథాలయ సంస్థకు ఉన్నాయని తెలిపారు. ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా, కబ్జా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వంశీకృష్ణ హెచ్చరించారు. వెల్దుర్తిలో శాఖ గ్రంథాలయ భవన నిర్మాణానికి గత ఏడాది క్రితం రూ.25 లక్షలు మంజూరు కాగా రూ.22.50 లక్షల రూపాయలు భవన నిర్మాణం చెప్పడానికి టిఎస్ ఈ డబ్బు ఐడిసి ఇంజనీరింగ్ శాఖ వారికి చెల్లించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ సహాయకులు నరేందర్ రెడ్డి జూనియర్ సహాయకులు శంకర్ వెల్దుర్తి గ్రంథాలయాలు లైబ్రేరియన్ స్వామి పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌కు సిటీ స్కానింగ్ సెంటర్

ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్ : మెదక్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెదక్ పట్టణంలో సిటీ స్కానింగ్ సెంటర్‌ను మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సిటీ స్కానింగ్ లేకపోవడం వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అంశంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాతో చర్చించినట్లు పేర్కొన్నారు. దీంతో మంత్రి సుముఖత వ్యక్తం చేశారని, త్వరలోనే మెదక్ పట్టణంలో సిటీ స్కానింగ్ ఏర్పాటయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు.

యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగసనాలు

నవతెలంగాణ-చేగుంట



మానవుడి సంపూర్ణ జీవన విధానమే యోగాసనాలు అని డాక్టర్ అల్లి నరేష్ పేర్కొన్నారు. రథ సప్తమినీ పురస్కరించుకుని జీవన మంత్ర యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డిపల్లి కాలనీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు శుక్రవారం యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవన మంత్ర యోగ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.అల్లి నరేష్ కార్యక్రమంలో పాల్గొని సూర్యనమస్కారాలు, ఆసనాలు, ప్రాణాయామం గురించి వివరిస్తూ వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి, మానసిక ఒత్తిడిని యోగ ద్వారా ఏ విధంగా తగ్గించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జీవన మంత్ర యోగ ఫౌండేషన్ సభ్యులు గర్దాస్ మనోహర్, గందే ప్రశాంత్, పెంటా గౌడ్, సంతోష్, సుభాష్ గౌడ్, భూపాల్ రెడ్డి, పాఠశాల యస్. ఓ శ్రీవాణి, ఫిజికల్ డైరెక్టర్ గిరిజా, అనిత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత బస్సు రద్దు సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని ఆటోల యజమానులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటో యూనియన్ల బందు పిలుపుమేరకు చిన్న శంకరంపేట మండల కేంద్రంతో పాటు గవ్వల పల్లి తదితర గ్రామాలలో ఆటోల యజమానులు ఆటోలను బందు చేశారు. పల్లెటూర్లలో నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగింది. శుక్రవారం గవ్వల పల్లి ఎక్స్ రోడ్డు వద్ద సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అరగంటసేపు ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకోను విరమింపజేశారు. ఈ సందర్భంగా గవ్వలపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు ముత్తిగళ్ళ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వలన ఆటో యజమానులకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ఆటోలు నడవక తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రోజువారి వేతనం ఐదువందల రూపాయలు చెల్లించాలన్నారు. తమ పిల్లల చదువులకు ఫీజులు కట్టలేకపోతున్నామని పూట గడవక తమ భార్య పిల్లలను పోషించుకోలేక రోడ్డున పడ్డామని ఆందోళన చెందారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు గౌడ్, ఉపాధ్యక్షులు దుర్గ గౌడ్, నరసింహులు, మహిపాల్, ప్రభాకర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

వెండి ఆభరణాలను బహుకరణ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో జరిగిన తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలకు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు వెండి ఆభరణాలను తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్రెడ్డి , పురుషోత్తం రావు, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి
నవతెలంగాణ-మనోహరాబాద్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మె సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కాళ్లకల్ పారిశ్రామిక ప్రాంతంలో పలు పరిశ్రమలు మూసివేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో కార్మికులు హక్కులను కాలరాసిం దన్నారు. కాంట్రాక్టు విధానాన్ని ప్రోత్సహిస్తూ, , రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసిందన్నారు. అచ్చేదిన్ అయేగా, మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నేటికీ ఏం చేయలేకపోయారన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు, పేద కుటుంబానికి రూ.15 లక్షలు అకౌంట్‌లో జమ చేస్తాం, ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి నేటికీ అతిగతీ లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పొరేట్లకు పని చేసిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసి నల్ల చట్టాలు తీసుకువస్తే చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాటం చేసి మోడీ మెడలు వంచిన చరిత్ర రైతాంగానికి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదలను ఆదుకోవడం కోసం యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని తెస్తే, మోడీ ప్రభుత్వం చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కూలీలకు ఉపాధి లేకుండా నిధులు తగ్గించి వ్యవసాయ కూలీల పొట్టగొడుతుందన్నారు. ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి ఉద్యోగులను ప్రజలను నడ్డి విడిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి ఆసిఫ్, వీరేశ్, స్వామి, బాలేష్, తిరుపతి, ఉపేందర్, స్వరూప, గురుమూర్తి, వివిధ రంఘాల కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం
నవ తెలంగాణ-హవేలీఘనాపూర్

కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, కేంద్రం వ్యతిరేక విధానాలను విడనాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక, కర్షక సంయుక్త కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక పేద ప్రజలపై ధరలు పెంచుతూ హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ సంస్థలకు రాయితీ రూ.80 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. దేశంలో ఉన్న 140 కోట్ల మంది పేదలకు పెట్టిన బడ్జెట్లో సంపన్నులకే మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కార్మికులకు అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా నాయకురాలు దుర్గ, ఆటో యూనియన్ జిల్లా నాయకుడు ప్రభాకర్, గ్రామపంచాయతీ నాయకుడు ప్రవీణ్, అంగన్వాడి నాయకురాలు యశోద, లక్ష్మి, రజిత, ఆశ వర్కర్ల నాయకురాలు సావిత్రి, సునీత,స్వప్న, హమాలి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

గ్రామస్తుల డిమాండ్
ఉపాధ్యాయులకు మెమో జారీ చేసిన ఎంఈఓ
డీఈఓకు ఫిర్యాదు చేస్తా : ఎంఈఓ
నవతెలంగాణ -వెల్దుర్తి



సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండల పరిధిలో నెల్లూరు ప్రైమరీ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు తరగతులు కొనసాగుతుందని అందులో చదివే పేద విద్యార్థిని విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. వారు సమయపాలన పాటించడం లేదని పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసినా వారి పద్ధతి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం 10:30 గంటల వరకు ఉపాధ్యాయులు రాకపోవడంతో చిన్నారులు పాఠశాలలకు వచ్చి తరగతి గదిలో కూర్చుని అల్లరి చేయడం గొడవలు పడడం కొందరు విద్యార్థులు ఆడుకోవడం గమనించిన గ్రామస్తులు ఉపాధ్యాయులు రాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మండల విద్యాధికారి యాదగిరికి సమాచారం ఇవ్వగా పాఠశాలను ఎంఈఓ యాదగిరి సందర్శించి పరిశీలించారు. 11:30 గంటలకు ఉపాధ్యాయులు వెంకటరెడ్డి పాఠశాలకు వచ్చారన్నారు ఆలస్యంగా వచ్చిన వెంకటరెడ్డికి వెంటనే మెమో జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందిస్తామని చెప్పారు. మరో ఉపాధ్యాయురాలు రజిత కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సాంబయ్యకు సెలవు పత్రం ఇచ్చి వెళ్లారని ఎంఈఓ యాదగిరి తెలిపారు. తరచుగా నెల్లూరు పాఠశాలకు ఉపాధ్యాయులు ఒకరు తర్వాత ఒకరు గైరాజరవుతూ విద్యార్థులకు పాఠాలు బోధించడంలో అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఇదేమి పద్ధతి అని ప్రశ్నిస్తే గ్రామస్తులనే ఉపాధ్యాయులు బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇద్దరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఇక్కడ నుంచి బదిలీ చేయించి వేరే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

పట్టణాభివృద్ధికి మున్సిపల్ వార్షిక బడ్జెట్ ఆమోదం

బడ్జెట్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి మున్సిపల్ వార్షిక బడ్జెట్ ప్రతిపాదన కోసం బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైత్ రాం నాయక్ బడ్జెట్ ప్రతిపాదించగా మున్సిపల్ అకౌంటెంట్ వెంకట్ రావు బడ్జెట్‌కు సంబంధించిన వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి అంచనా వేసిన బడ్జెట్ మొత్తం ఆదాయం సాధారణ నిధులు గ్రాంట్లు కలుపుకొని రూ.4088.82 లక్షలు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం వ్యయం రూ.4052.78 లక్షలుగా నిర్ణయించారు. ఈ సంవత్సరానికి అంచన వేసిన మున్సిపల్ సాధారణ ఆదాయం రూ.697.82 లక్షలు కాగా, అంచనా వేసిన మున్సిపల్ సాధారణ వ్యయం రూ.661.78 లక్షలు. 2024-25 సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయం గ్రాంట్ల ద్వారా రూ.3382.00 లక్షలు కాగా, అంచనా వేసిన వ్యయం గ్రాంట్ల ద్వారా రూ.3382.00 లక్షలు. 2024-25 సంవత్సరానిగాను 10 శాతం గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించిన సాధారణ నిధులు రూ.66.18 లక్షలు, చార్జెడ్ వ్యయం కోసం సాదరణ నిధులు రూ.429. 93 లక్షలు కేటాయించారు. ఈ సంవత్సరానికి గాను 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ కోసం సాధారణ నిధులు రూ.36.24 లక్షలు కేటాయించడం జరిగింది. 2024 -25 సంవత్సరానికి మిగులు బడ్జెట్ రూ.36.04 లక్షలుగా బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసి రాజకీయాలకతీతంగా కృషి చేయాలని కోరారు. రాబోయే వేసవికాలంలో నర్సాపూర్ పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ పట్టణ వాసులు తీవ్రంగా ఎదుర్కొంటున్న కోతులు, వీధి కుక్కల బెడతను నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ విషయంపై త్వరలో మిషన్ భగీరథ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది ప్రజలు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైత్ రాం నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమోద్దీన్, కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, సంఘసాని సురేష్, గోడ రాజేందర్, యాదగిరి, సునీత బాల్ రెడ్డి, లతా రమేష్ యాదవ్, రుక్కమ్మ, ఇశ్రాత్ సిద్ధికి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ పూర్తి చేయకుంటే చర్యలు తప్పవు

మిల్లర్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తాం
29 చివరి గడువులోపు పూర్తి చేయాలి
రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన కలెక్టర్ రాజర్షిషా
నవతెలంగాణ-మెదక్



సీఎంఆర్ పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలో అధిక శాతం సీఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లుల యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరులోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వం ఫిబ్రవరి 29 వరకు అవకాశం ఇచ్చిందని, అప్పటి వరకు బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. నెలలు గడుస్తున్నా మిల్లర్లు అవలంభిస్తున్న అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఖరాఖండీగా తేల్చిచెప్పారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీఎంఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్దేశిత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరులోపు ఎఫ్సీఐకి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, డిసిఎస్ఓ బ్రహ్మారావు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చేగుంట



దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని శుక్రవారం చేగుంట బీఆర్ఎస్ నాయకులు హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధన్న, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ యాదవ్, రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లూరు, కరీంనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలుపుల స్వామి, టెలికం బోర్డు మెంబర్ సోమ సత్యనారాయణ, నాయకులు కామారం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఈఈ జేఏసీ జిల్లా విద్యుత్‌ ఉద్యోగుల లంచ్‌ అవర్‌ నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సిద్దిపేట జిల్లా విద్యుత్‌ ఉద్యోగులు టీఎస్‌ పీఈఈ జేఏసీ ఆధ్వర్యంలో లంచ్‌ అవర్‌ నిరసన కార్యక్రమం సిద్దిపేట ఎస్‌ఈ ఆఫీస్‌ విద్యుత్‌ భవన్‌ ముందు నిర్వహించారు. దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటునారు. వారికి మద్దతుగా నిరసనలో పాల్గొన్నట్లు జేఏసీ సభ్యులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్‌ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం జరిగిందనీ, దానికి వ్యతిరేకంగా విద్యుత్‌ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భద్రయ్య, గంగాధర్‌, హుస్సేన్‌, శ్రీనివాస్‌, చంద్రారెడ్డి, ఇంజనీర్లు, సర్కిల్‌ ఆఫీస్‌ ఉద్యోగులు, కార్మికులు, పాల్గొన్నారు.

లేబర్‌ కోడ్లు రద్దు చేయకుంటే బీజేపీని గద్దె దించడం ఖాయం



నవతెలంగాణ-కొండపాక

నాలుగు లేబర్‌ కోడ్లను రద్దు చేయకుంటే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తటోజి రవీంద్రచారి, రైతు సంఘం మండల కార్యదర్శి ముడోజు కనకచారి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైస్కూల్‌ గ్రౌండ్‌ నుండి అంబేద్కర్‌ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్పొరేట్‌ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జాలిగామ ప్రభాకర్‌, పల్లె శ్రీనివాస్‌, కాస రమేష్‌, బైరెడ్డి లీలా రెడ్డి, జగపతి, నాగరాజు, ప్రకాష్‌, ఎల్లయ్య, కిష్టయ్య , నర్సింలు, పిల్లి లచ్చవ్వ, నక్క లక్ష్మి, కాసా నాగలక్ష్మి, గజ్వేల్‌ ఎల్లవ్వ, వెళ్తూరి లలిత, మల్లమ్మ కొమ్ము పద్మ పాల్గొన్నారు.

నేడు కేసీఆర్‌ 70వ జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్‌ వంటేరు ప్రతాప్‌ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్‌

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్‌ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు 70వ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్‌ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడి రాష్ట్రం సాధించినట్లు ఆయన తెలిపారు. నీళ్ల, నిధులు, నియమకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నష్టం జరుగుతుందని భావించిన కేసీఆర్‌ 2001లో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాల పాటు అనేక పోరాటాలు చేసి చివరకు ప్రాణ త్యాగానికైనా కేసీఆర్‌ వెనకాడలేదని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం సాధించడమే కాకుండా పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశంలోనే తెలంగాణకు అభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం విశేషం అన్నారు. దేశంలో నలుమూలల నుండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసినందుకు ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు ఐఏఎస్‌, ఐపీఎస్‌ అధికారులు వచ్చి పరిశీలించి కెసిఆర్‌ కు కితాబ్‌ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత నిధులు ,నియామకాలు, ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని దేశపటంలో నిలబెట్టినట్లు ఆయన అన్నారు. మిషన్‌ భగీరథ నీ పథకాన్ని తీసుకొచ్చి ఇంటింటికి తాగునిచ్చి ప్రతి బిందెలో కేసీఆర్‌ కనిపించేలా చేసినట్లు ఆయన అన్నారు. మల్లన్న సాగర్‌, కొండపోచ మ్మ జలాశయాలను నిర్మించి రైతుల కన్నుల్లో ఆనందాన్ని చూసేందుకు కేసీఆర్‌ చేసిన ప్రయత్నం దేశానికి ఆదర్శం గా నిలబడ్డాను కేసిఆర్‌ చేసిన ప్రయత్నం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అంతేకాకుండా రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్‌, కళ్యాణ్‌ లక్ష్మీ, షాదీ ముబారక్‌ కేసీఆర్‌ కిట్టు, అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే గజ్వేల్‌ అసెంబ్లీ నియోజకవర్గం నుండి వరుసగా మూడోసారి విజయం సాధించి రికార్డు సాధించిన కెసిఆర్‌ జన్మదిన వేడుకలను శనివారం విజయవంతంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నమని చెప్పారు. ఉదయం 9 గంటలకు పట్టణంలో హనుమాన్‌ వాగ్‌ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కేక్‌ కట్‌ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటలకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని, సమీకృత మార్కెట్లో 11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. గజ్వేల్‌ నియోజకవర్గం తో పాటు సమీప నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

యాసంగిలో ఉధృతమవుతున్న కాండం తొలిచే పురుగు



నవతెలంగాణ-జగదేవపూర్‌

మండలంలో యాసంగిలో సుమారు పదివేల ఎకరాల్లో పంటలు సాగు చేశారని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ వరి పైర్లు కొన్ని చోట్ల నారు మడి దశలోనూ మరికొన్నిచోట్ల పిలక దశలోనే ఉన్నాయన్నారు. గత సంవత్సరం యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృతి వల్ల అధికంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ యాసంగిలో కూడా నారు మడి, పిలక దశలో కాండం తొలిచే పురుగు ఉధృతి అధికంగా గమనించటం జరిగిందన్నారు. మండలంలోని ఆలీరాజ్‌పేట్‌, తీగుల్‌, మునిగడప, వట్టిపల్లి, బస్వాపూర్‌, చాట్లపల్లి గ్రామాలను సందర్శించి రైతులకు కాండం తొలిచే పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పురుగు ఉధృతి గమనించటానికి దీపపు ఎరను, సోలార్‌ దీపపు ఎర లేదంటే లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగుపై నిగా పెట్టాలన్నారు. పిలక దశలో ఎకరాకు 3 లింగాకర్షణ బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25-30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలి. 15 రోజుల వయసున్న పిలక దశలో ఉన్న వరి పైరు పై ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బో ఫ్యూరాన్‌ 3 జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్‌ హైడ్రోక్లోరైడ్‌ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్‌ 0.4 జి గుళికలు 4 కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలన్నారు. వరి పంట చిరు పొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతి గమనించినట్లయితే కార్టాప్‌ హైడ్రోక్లోరైడ్‌ 50 ఎస్‌పి 2 గ్రాములు (400 గ్రాములు/ఎకరాకు) లేదా ఎకరాకు క్లోరాంట్రానిలిప్రోల్‌ 0.3 మి లీ (60 మి లీ/ఎకరాకు) లేదా ఐసోసైక్లోసిరమ్‌ 0.6 మి లీ (120 మి లీ/ఎకరాకు) ఒక లీటర్‌ నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. క్షేత్ర ప్రదర్శనలో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు

- మున్సిపల్‌ చైర్మన్‌ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్‌

రానున్న వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు రానివ్వబోమని గజ్వేల్‌ ప్రజ్ఞాపూర్‌ మున్సిపల్‌ చైర్మన్‌ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్‌ చైర్మన్‌ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వృధా చేయకూడదని ఆయన సూచించారు. మిషన్‌ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్‌ ఎమ్మెల్యే కేసీఆర్‌ కే దక్కిందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటికి ఎలాంటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తం అవుతూ నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. అందుకు ప్రజలు సహకరించవలసిన అవసరం ఉందన్నారు. మున్సిపల్‌ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. మున్సిపల్‌ పాలకవర్గం ఐక్యతతో ఉండి సమిష్టిగా అభివృద్ధికి కట్టుబడి ముందుకు వెళ్తున్నామని ఆయన చెప్పారు. పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామని దీనికి కొత్త ప్రభుత్వం సహకారాన్ని తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కొనసాగించేలా చూస్తామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. శనివారం జరగనున్న మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్‌ శాసనసభ్యులు కేసీఆర్‌ జన్మదిన వేడుక సందర్భంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

కాంగ్రెస్‌కు వారసులం మేమే

- శ్రీవాసరెడ్డి మమ్ముల్ని పట్టించుకోవడం లేదు



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్‌ పార్టీకి అసలైన వారసులం మేమేనని, గత 30 ఏళ్లుగా నియోజకవర్గంలో అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్‌ పార్టీని బ్రతికిస్తున్నామని, అలాంటి

తమని కాదని చెరుకు శ్రీనివాస్‌ రెడ్డి ఆయన అనుచరులకే ఎస్‌డీఎఫ్‌ పనులను ఇవ్వడం అన్యాయమని కాంగ్రెస్‌ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్‌, మాజీ ఎంపీటీసీ, సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు సంజీవరెడ్డి, రైతు విభాగం దుబ్బాక మండలాధ్యక్షుడు అందె రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పన్యాల శ్రావణ్‌ కుమార్‌ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారడం చెరుకు శ్రీనివాస్‌ రెడ్డి నైజమని, గతంలో తమపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపించారు. శ్రీనివాస్‌ రెడ్డి వల్ల కాంగ్రెస్‌ పార్టీ నష్టపోతుందని, దుబ్బాక ఉప ఎన్నికలు, సాధారణ ఎన్నికల్లో శ్రీనివాస్‌ రెడ్డి డిపాజిట్‌ కోల్పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, కాంగ్రెస్‌ పార్టీ పెద్దలు తమ కష్టాన్ని గుర్తించి తమకు సరైన ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దుబ్బాక, అక్బర్‌ పేట భూంపల్లి, మిరుదొడ్డి, దౌల్తాబాద్‌ మండలాల కాంగ్రెస్‌ నాయకులు శ్రీధర్‌ రెడ్డి, మధుసూదన్‌ రెడ్డి, బాలకృష్ణ, కడవేర్గు రాజేందర్‌, భాస్కర్‌ రెడ్డి, మహిపాల్‌, మహేందర్‌ రెడ్డి, కాల్వ బాలరాజు, స్వామి, అజ్జ రవీందర్‌, రాజేష్‌, తిరుమలేష్‌, యాదగిరి, వెంకట్‌, నర్సిములు పాల్గొన్నారు.

ఐఓసీ భవనంలో ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ- గజ్వేల్‌

అఖిల భారత ఉద్యోగస్తుల సమైక్య వైస్‌ చైర్మన్‌ మారం జగదీశ్వర్‌ పిలుపు మేరకు సమీకృత కార్యాలయం గజ్వేల్‌ నందు భోజన విరామ సమయంలో టీఎన్జీవోస్‌ గజ్వేల్‌ యూనిట్‌ అధ్యక్షులు బి లింగం ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉద్యోగస్తులు నిరసన తెలిపారు. శుక్రవారం గజ్వేల్‌ పట్టణంలో దేశవ్యాప్తంలో భాగంగా టిఎన్జీవో అన్ని విభాగ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు బి లింగం మాట్లాడుతూ పి ఎఫ్‌ ఆర్‌ డి ఏ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. కాంట్రాక్ట్‌ ఉద్యోగస్తులను రెగ్యులర్‌ చేస్తూ కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాగభూషణం, జబీనాసుల్తానా, రాజశేఖర్‌ రెడ్డి, ఈశ్వర్‌, భరత్‌, నరేష్‌, శ్రీకాంత్‌, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

సమ్మె , గ్రామీణ బంద్‌ సక్సెస్‌

- సిద్దిపేటలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్‌: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరించే కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక చేపట్టిన సమ్మె, గ్రామీణ బంద్‌ సిద్దిపేట జిల్లా కేంద్రంలో జయప్రదమైందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్‌, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచే నర్సింహులు, హెచ్‌ఎంఎస్‌ జిల్లా అధ్యక్షులు ఈదారి మల్లేశం అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైస్కూల్‌ గ్రౌండ్స్‌ నుండి పాత బస్టాండ్‌ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాల చట్టం, సమ్మె చేసే హక్కు, సంఘము ఏర్పాటు చేసుకునే హక్కు తదితర అంశాలతో కార్మిక వర్గం హక్కుల్ని హరించిన బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపు నిచ్చారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలపై మరిన్ని భారాలు వేసిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని, ప్రతి పేదవాడికి బ్యాంక్‌ అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఈ భారీ ర్యాలీలో సంఘీభావం ప్రకటించిన వారిలో సీపీఐఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌, బీఆర్‌ఎస్‌ జిల్లా నాయకులు పాల సాయిరాం, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్‌, నాయకులు కొండం సంజు కుమార్‌, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌, ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల జనార్ధన్‌, జిల్లా అధ్యక్షులు మధు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చొప్పరి రవికుమార్‌, ఎం.పద్మ, అమ్ముల బాలసయ్య, మామిడాల కనకయ్య, చింతల వెంకటయ్య, మండల భాస్కర్‌, రాజమౌళి, మల్లయ్య, బి ఆర్‌ టి యు జిల్లా నాయకులు శోభన్‌,మోహన్‌ రెడ్డి, బాయికాడి శ్రీనివాస్‌, శేఖర్‌ ఏఐటీయూసీ జిల్లా నాయకులు బెక్కంటి సంపత్‌, హెచ్‌ఎంఎస్‌ జిల్లా నాయకులు నాగరాజ్‌, మాదాసు రాములు ఈదరి లక్ష్మణ్‌ పాల్గొన్నారు

లేబర్‌ కోడ్‌లు రద్దు చేయకపోతే బీజేపీని గద్దె దించడం ఖాయం



నవతెలంగాణ-చేర్యాల

కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌ కోడ్లను రద్దు చేయకుంటే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకటమావో, ఏఐటీయూసీ బీటీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్‌ అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌ నుండి సినిమా థియేటర్‌ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్పొరేట్‌ శక్తులకు అనుకూలంగా సవరించారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బ్యాంకింగ్‌, ఎల్‌ఐసి, బిఎస్‌ఎన్‌ఎల్‌, విమానయానం, మైనింగ్‌ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేసి ఈ దేశ సంపదను కొల్లగొట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బద్దీపడగ కృష్ణా రెడ్డి, ఇప్పకాయల శోభ, రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్‌ కుమార్‌, ఆముదాల రంజిత్‌ రెడ్డి, గొర్రె శ్రీనివాస్‌, ఆముదాల నర్సిరెడ్డి, రేపాక కుమార్‌, మల్కని ఎల్లయ్య, ముస్త్యాల ప్రభాకర్‌, బక్కెళ్లి బాలకిషన్‌, రాళ్లబండి చందు, బోయిని మల్లేశం, దర్శనం రమేష్‌, పండుగ యాదగిరి, బొడుగం రాంరెడ్డి, గుండ్ర రవి, బ్రహ్మయ్య, కత్తుల భాస్కర్‌ రెడ్డి, పొన్నబోయిన మమత, కర్రె అంజనేయులు, నంగి కనకయ్య, వెలుగల యాదగిరి, గూడెపు సుదర్శన్‌, దండబోయిన వెంకటేష్‌, రాళ్లబండి భూమయ్య, జంగిలి యాదగిరి, కర్రె ఆంజనేయులు,నంగి కనకయ్య, దండబోయిన వెంకటేష్‌, శిగుళ్ల నరేష్‌, చక్రపాణి, చాప లక్ష్మీ రంగు రమేష్‌ పాల్గొన్నారు.

కార్మిక రైతాంగ వ్యతిరేక మోడీని గద్దె దించాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ



నవతెలంగాణ- గజ్వేల్‌

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతూ కార్మిక, రైతు, ఉద్యోగుల, కూలీల వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని మోడీని గద్దె దించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బందులో భాగంగా గజ్వేల్‌ పట్టణంలో ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్‌ కంపెనీల కోసం చట్టాల రూపొందించారన్నారు. కార్మిక రక్షణ చర్యలు తొలగించడం జరిగిందని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కనీస పెన్షన్‌ రూ.10 వేలు అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. మున్సిపల్‌, గ్రామ పంచాయతీ, విద్యుత్‌ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్‌ చేయాలన్నారు. ఆటో డ్రైవర్లు, హమాలి, భవన నిర్మాణం అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమగ్ర బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. స్కీం వర్కర్లు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీస వేతనం బీమా పెన్షన్‌ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్‌ బెనిఫిట్స్‌ ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా నాయకులు వేణుగోపాల్‌, రంగారెడ్డి, బాల లక్ష్మీ, నర్సింలు, ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోశయ్య, కార్మిక సంఘాల నాయకులు యాదగిరి కుమార్‌, ఎల్లయ్య, స్వామి, కనకవ్వ బాబు, మల్లేశం దశరథ్‌ నగేష్‌ బాబురావు, వెంకటేష్‌, శ్రీనివాసు, పోశయ్య సాజిద్‌ ,కుమార్‌, సురేందర్‌, దుర్గారెడ్డి ఆ రాములు, కనుకయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని వ్యాస మహర్షి యోగ సొసైటీ , సిద్దిపేట యోగా యోగాసన స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో కోమటి చెరువుపై సూర్య నమస్కారాలు నిర్వహించారు. ప్రముఖ యోగ గురువులు తోట సతీష్‌ , సంధ్యల ఆధ్వర్యంలో సూర్య శ్లోకాలతో లయబద్ధంగా సూర్య నమస్కారాలను చేయించారు. రథసప్తమి వేడుకలు పురస్కరించుకొని 21 రోజులు సూర్యనమస్కారాలు చాలెంజ్‌ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. పాల్గొన్న యోగ సాధకులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షులు తోట అశోక్‌ , వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్‌ రెడ్డి , సంఘ ప్రతినిధులు కే .అంజయ్య , ప్రోగ్రాం కన్వీనర్‌ రాజమల్లయ్య , కో కన్వీనర్‌ లింగమూర్తి, యుటిఎంఎ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ , ట్రేస్మా రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్‌ రెడ్డి, భారత్‌ స్వాభి మాన్‌ పతంజలి సమితి జిల్లా అధ్యక్షులు రంగాచారి , వార్డు కౌన్సిలర్‌ వడ్లకొండ సాయి, పూర్ణిమ ఎల్లం యాదవ్‌ , పతంజలి పట్టణ అధ్యక్షులు యోగా శిక్షకులు శివ శ్రీనివాస్‌ , యోగా అసోసియేషన్‌ చీఫ్‌ ప్యాట్రన్‌ చిప్ప ప్రభాకర్‌, తపస్‌ జిల్లా అధ్యక్షులు గూడెం రఘువర్ధన్‌ రెడ్డి, రాష్ట్ర నాయకులు సింగోజి జనార్ధన్‌, శ్రీనాథ్‌ రెడ్డి, వంగ నర్సిరెడ్డి, సిరి చిల్డ్రన్స్‌ హాస్పిటల్‌ డాక్టర్‌ సాయి పాల్గొన్నారు.

కార్పొరేట్‌, మతతత్వ విధానాలపై తిరుగుబాటు



నవతెలంగాణ-దుబ్బాక

కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంబిస్తున్న మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, రైతులు తిరుగుబాటు చేశారు. అందులో భాగంగా శుక్రవారం దుబ్బాక పట్టణంలోని గాంధీ విగ్రహ చౌరస్తా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్‌, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రంగయ్య, దుబ్బాక పట్టణ అధ్యక్షులు కొంపెల్లి భాస్కర్‌ దీకొండ శ్రీనివాస్‌, సీఐటీయూ నాయకులు ఎల్లయ్య లక్ష్మీవసంత, సాధిక్‌ పలువురు ముఖ్య నాయకులు హాజరై మాట్లాడారు. త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్‌ కోడ్లను తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. రాబోవు పార్లమెంట్‌ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ మతతత్వ విధానాన్ని ఓడించేందుకే కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, బ్యాంక్‌, ఎల్‌ఐసీ ఉద్యోగులు, దేశ ప్రజలందరూ ఏకమౌతున్నారని హెచ్చరించారు. ఈ ర్యాలీ, బహిరంగ సభలో సీఐటీయూ నాయకులు ఎల్లయ్య లక్ష్మి వసంత, ప్రవీణ, భాగ్యలక్ష్మీ, మంజుల, విజయ, భులక్ష్మి, శ్యామల, శంకర్‌, శ్రీనివాస్‌, రాములు, బత్తుల రాజు, మెరుగు రాజు, కృష్ణహరి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

గజ్వేల్‌ తహసిల్దారుగా చిల్లా శ్రీనివాస్‌



నవతెలంగాణ- గజ్వేల్‌

గజ్వేల్‌ తహసీల్దారుగా సీహెచ్‌.శ్రీనివాస్‌ బాధ్యతలు స్వీకరించారు. గజ్వేల్‌ తహసీల్దారుగా పనిచేసిన జి.బాల్‌రాజును కొండపాకకు, కొండపాకలో పనిచేస్తున్న సీహెచ్‌ శ్రీనివాస్‌ను గజ్వేల్‌ తహసీల్దారుగా బదిలీ చేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ ప్రశాంత్‌ జీవన్‌ పాటిల్‌ ఉత్తర్వులు వెలువరించారు. ఈ మేరకు శుక్రవారం గజ్వేల్‌ తసిల్దార్‌.గా.శ్రీనివాస్‌ బాధ్యతలు చేపట్టారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న టాస్క్‌ ఫోర్స్‌ పోలీసులు



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ అనుమతి లేకుండా చేర్యాల పోలీస్‌ స్టేషన్‌ పరిధిలోని ఆకునూరు గ్రామ శివారు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను టాస్క్‌ ఫోర్స్‌ అధికారులు, సిబ్బంది పట్టుకొని చేర్యాల పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ ఫోర్స్‌ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆకునూరు శివారులో అదే గ్రామానికి చెందిన మంతపురి ప్రశాంత్‌ శుక్రవారం తన ట్రాక్టర్‌ నెంబర్‌ ఏపీ 23కె 3958లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ ఫోర్స్‌ పోలీస్‌ అధికారులు, సిబ్బంది వెళ్లి ట్రాక్టర్‌ను పట్టుకొని చేర్యాల పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ ఫోర్స్‌ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్‌ బియ్యం అక్రమ రవాణా చేసినా పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్‌ 100, సిద్దిపేట టాస్క్‌ ఫోర్స్‌ ఆఫీసర్స్‌ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.


దేవులపల్లి రమేశ్‌కు శ్రీ శ్రీ కళా వేదిక ప్రశంసలు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల తెలుగు అతిథి ఉపాధ్యాయులు రచయిత దేవులపల్లి రమేష్‌ శ్రీ శ్రీ కళా వేదిక ప్రశంసలను అందుకున్నారు. (ఐ.ఎస్‌.ఓ) గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల నైజం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. అంతర్జాల కవితల పోటీల్లో పాల్గొని కవిత గానం చేసినందుకు ఉత్తమ కవితగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో అభినందనలతో శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్‌ కత్తిమాండ ప్రతాప్‌, సంస్థ ప్రతినిధులు రమావతి, ఈశ్వరి,లలిత, సంపత్‌, భాగ్యలక్ష్మి, అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ధ్రువపత్రాన్నిరచయిత దేవులపల్లి రమేశ్‌ కు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

జీవ కోటికి సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవం



నవతెలంగాణ-సిద్దిపేట

జీవకోటికి సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవమని పతంజలి యోగ సమితి, యువభారత్‌ జిల్లా అధ్యక్షుడు పెద్ది మనోహర్‌, రన్నర్స్‌ అసోషియేషన్‌ ప్రతినిధి కత్తుల బాపురెడ్డి అన్నారు. పతంజలి యోగ, యువ భారత్‌ ఆధ్వర్యంలో రథ సప్తమి పురస్కరించుకొని సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు బొజ్జ అశోక్‌, ఆహార యోగ ప్రతినిధి సామ ఎల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్‌ ప్రతినిధి పూదిల్ల శ్రీనివాస్‌, పతాంజలి యోగ ప్రతినిధులు డా. కృష్ణమూర్తి, తిప్పర్తి భాస్కర్‌, జూలూరి రవికుమార్‌, కాపర్తి రాములు, కనకరాజు, గోపిశెట్టి బిక్షపతి, అయిత కాశీనాథ్‌, దేవేందర్‌ గౌడ్‌, బల్ల భాస్కర్‌, నవీన్‌, ప్రభుదాస్‌, హన్మంతరెడ్డి, మల్లేషం, రాజు, తోట రమేష్‌ పాల్గొన్నారు.

సీఐని కలిసిన మార్కెట్‌ వైస్‌ చైర్మన్‌



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల సర్కిల్‌ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీపురం శ్రీనును శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌ సర్కిల్‌ కార్యాలయంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌ పుర్మ వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించారు. సీఐని కలిసిన వారిలో ఆకునూరు ఎంపీటీసీ సుంకరి శ్రీధర్‌ గౌడ్‌, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్‌ ముస్త్యాల కిష్టయ్య ఉన్నారు.

18న కవి సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 18న ఉదయం 10 గంటలకు స్థానిక ప్రెస్‌ క్లబ్‌లో సిద్దిపేట జిల్లా రచయితల సంఘం(సిరసం) మరియు శ్రీ వాణీ సాహిత్య పరిషత్‌ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సిద్దిపేట జిల్లా రచయితల సంఘం(సిరసం) అధ్యక్షులు అమ్మన చంద్రా రెడ్డి , శ్రీ వాణీ పరిషత్‌ అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రముఖులైన 37 మంది కవులు పాల్గొని తమ కవితలను వినిపించనున్నారనీ తెలిపారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. కలెక్టర్‌ గా కవ్వం రామకృష్ణారెడ్డి, డీఈవోగా హర్షిత్‌, ఎంఈఓగా ఎం.డి. రిజ్వాన్‌, ఎంపీడీవోగా జిగురు సాత్విక్‌, ఎమ్మార్వోగా ఈశ్వర్‌, పీఈటీగా శివ గణేష్‌, అటెండర్‌గా సాయి చరణ్‌, అరవింద్‌లు వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించి అభినందనలు తెలిపారు.

భారత్‌ బంద్‌కు మద్దతుగా కార్మికుల దీక్ష

- పలు పార్టీల నాయకుల రాస్తా రోక



నవతెలంగాణ- హుస్నాబాద్‌ రూరల్‌: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి అమలు చేయబోతున్న నాలుగు లేబర్‌ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్‌ డిమాండ్‌ చేశారు. భారత్‌ బంద్‌కు మద్దతుగా శుక్రవారం కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్‌ కార్యాలయం ఎదుట దీక్ష నిర్వహించారు. పలు పార్టీల నాయకులు పట్టణంలోని అంబేద్కర్‌ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల రైతులపై వ్యవహరిస్తున్న తీరు పై అగ్రహ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంభానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్‌

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్న బోయిన రామవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మర్కుక్‌ ఎంపీపీ తాండ పాండు గౌడ్‌, మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు చిన్న బోయిన మల్లేష్‌, ఆంజనేయులు, సుధాకర్‌, ఉప్పరి నరేష్‌,లక్ష్మణ్‌,వెంకటేష్‌, ఎల్లం, సాదుల్లా తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

లిటిల్ బర్డ్స్ పాఠశాలలో స్వయం స్వపరిపాలన

నవతెలంగాణ-తొగుట



లిటిల్ బర్డ్స్ పాఠశాలలో పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించామని ప్రధానోపా ధ్యాయులు అశోక్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో స్థానిక లిటిల్ బర్డ్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిగా రిత్విక్, ఎంఈఓగా మనోహర్, డిఈఓగా సాత్విక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా ఇస్రామాహి న్, యాస్మిన్, తేజస్విని, నికిత, శరణ్య, అభిలాష్, మోజేష్, విజయ్, అయాన్, లవ కుమార్, ప్రదీప్, ఈశ్వర్ సాయి, ప్రసన్న, లోకేశ్వరి ,కిషోర్ ఆయేషా, భావన, శ్వేత, నందిత, జేమ్స్ పాల్ వర్షిత, రాజా జోసెఫ్, యోహాన్ పాల్గొన్నారు.

విలేజ్ బస్ ఆఫీసర్ జయేందర్ రెడ్డి

నవతెలంగాణ- రాయపోల్



మేడారం సమ్మక్క, సారక్క జాతరకు వెళ్ళలేని భక్తులకు టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ శుభవార్త చెప్పిందని, ఇంటి వద్ద నుండే మేడారం అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని బుక్ చేసుకునే అవకాశం కల్పించిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో విలేజ్ బస్ ఆఫీసర్ జయేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్క, సారక్క జాతరకు వెళ్లలేని భక్తులు వారి ఇంటి వద్ద నుంచే సమ్మక్క, సారక్క ప్రసాదం, బంగారం బుకింగ్ చేసుకోవాలనుకునే భక్తులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలోని గజ్వేల్, ప్రజ్ఞాపూర్,తూప్రాన్ కౌంటర్లకు విచ్చేసి బుకింగ్ చేసుకోవచ్చున్నారు. లేదా 7386367677, 9154298668, 7997801130 మొబైల్ నెంబరులకు ఫోన్ చేసి బుక్ చేసుకోవచ్చున్నారు. మేడారం జాతర అనంతరం ప్రసాదం భక్తులకు డోర్ డెలివరి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు భూంపల్లి విద్యార్థిని ఎన్నిక

నవతెలంగాణ-మిరుదొడ్డి



సూర్యాపేట జిల్లాలోని మల్లారెడ్డిగూడెంలో ఈనెల 17 వ తేదీ నుండి 19 వరకు జరిగే 33 వ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అక్బర్ పేట - భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతికి చెందిన బోయిని వెన్నెల ఎంపికైనట్లు పి ఈ టి వెంకటరెడ్డి తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయులు రాజేందర్ సార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవి శేఖర్ గౌడ్. శ్రీనివాస్ గౌడ్. భూపాల్, దయాసాగర్ రెడ్డి, ప్రకాష్, భాగ్యమ్మ, పద్మావతి, మేఘమాల, పెంటయ్య అభినందించారు.

సమగ్ర కుల గణన తీర్మానం ప్రవేశ పెట్టిన మంత్రి పొన్నం

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్



తెలంగాణ మంత్రి వర్గం ఈ నెల 4 న తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ సమగ్ర కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వెనుకబడిన తరగతుల,షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల, మిగతా బలహీన వర్గాల కి చెందిన ప్రజల అభ్యున్నతి కోసం వివిధ సామజిక, ఆర్థిక, విద్యా పరమైన ,ఉపాధి, రాజకీయ అవకాశాలు ప్రణాళికలు రూపొందించెలా అమలు పరిచేలా ఇంటింటి కుల గణన కుటుంబ సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పేర్కొన్నారు. కుల గణన పై పలు సార్లు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ప్రస్తావన చేశారని గుర్తుచేశారు. అందుకు అనుగుణంగా అందరి సంక్షేమానికి సంబంధించి ఉపయోగపడే విధంగా సమాచారాన్ని తీసుకొని ముందుకు పోతామన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మిత్రులందరి మంత్రి వర్గ తీర్మానం నుండి తీసుకున్నామన్నారు. జనాభా కుల గణన అనేది కేంద్ర ప్రభుత్వ పరిధి లో అయినప్పటికి రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులు దృష్ట్యా కుల గణన చేపడుతున్నాట్లు పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర కుల గణన ప్రవేశపెట్టినందుకు అవకాశం ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి ధన్యవాదాలు తెలిపారు.

ఎక్సైజ్ సీఐని కలిసిన మార్కెట్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల నూతన ఎక్సైజ్ సీఐ,ఎస్ఐ లు గా పదవీ బాధ్యత లు చేపట్టిన మురళీకృష్ణ,సువర్ణ ను శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం స్వీట్లు తినిపించారు.

అలయన్స్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైన్స్ క్విజ్ టాలెంట్ కాంపిటీషన్

నవతెలంగాణ-సిద్దిపేట



అలయన్స్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైన్స్ క్విజ్ టాలెంట్ కాంపిటీషన్ నిర్వహించినట్లు లయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమవనజ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలో సైన్స్ క్విజ్ టాలెంట్ కాంపిటీషన్ నిర్వహించామని, ప్రతి పాఠశాలలో 6 , 7, 8 వ తరగతులకు జూనియర్స్ గా 9 , 10 వ తరగతి విద్యార్థులకు సీనియర్స్ గా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్ష లో సుమారు 12,500 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ తెలిపారు. పరీక్షలు రాసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాలని ఆయా మండలాల ఎంఈఓ లకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, ఎంఈఓ లు ఆత్మ రాములు, యాదవ రెడ్డి, శ్రీనివాస్ , రాజి రెడ్డి, దేశ రెడ్డి పాల్గొన్నారు.

సేవాదల్ అధ్యక్షులుగా మాదాసు రాములు గౌడ్

నవతెలంగాణ- రాయపోల్



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుగా రాయ పోల్ మండల పరిధిలోని తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన మాదాసు రాములు గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం గాంధీభవన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని రాములు గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవి అప్పజెప్పినందుకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. తన ఎంపికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హనుమండ్లకాడి కిష్టారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులు

నవతెలంగాణ - కొమురవెల్లి



వినియోగదారుల హక్కుల పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలంగాణ వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షులు అంబడి పల్లి ఈశ్వర్ అన్నారు. వినియోగదారుల దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రాథోడ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లో ఆయనను సన్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కన్స్యూమర్ ఫోరం జాతీయ కన్వీనర్ సింపల్ రాథోడ్ ప్రముఖ రచయిత గాయకుడు జయరాజ్ , బిఎస్ఐ ప్రతినిధి రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొత్వాల్ దయానంద్, డాక్టర్ పెంట స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, యాదయ్య , అజమ్మాక్క, శకుంతల రెడ్డి, పెండం లక్ష్మీనారాయణ, సందీప్, ఏకాంబరం, వంశీధర్, సాయి మనీష్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బీసీ నేతలు

నవతెలంగాణ-దౌల్తాబాద్



బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పలువురు బీసీ ఎ కుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా శుక్రవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బీసీ ఏ కులాల పరిస్థితిని గురించి వారి స్థితిగతుల గురించి వివరించడం జరిగింది. తెలంగాణ బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాలు నరసింహులు ఉపాధ్యక్షులు గడప శ్రీహరి రాష్ట్ర కమిటీ ట్రెజరర్ అంబటి మల్లయ్య సుధాకర్ గంగపుత్ర కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వున్నప్పుడు తొలగించిన 27 కులాలను కొంతమంది బీసీ రాజకీయ నాయకులూ కళింగ్యులతో కుమ్మక్కు అయినా వారు తెలంగాణ లొ బీసీ లొ కలపాలని ప్రయత్నం చేస్తున్నారు.వారిని అరికట్టాడానికి తెలంగాణ బీసీ ఏ కులాల హక్కుల రక్షణ సమితి పోరాటాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ లొ ఆంధ్రప్రదేశ్ నుండి వలస వచ్చిన వారిని తెలంగాణ బీసీ కమిషన్ ద్వారా ప్రభుత్వం ద్వారా ఎన్నో ప్రయత్నలు చేస్తున్నారు.

హైనా దాడిలో లేక దూడ మృతి

నవతెలంగాణ-మద్దూరు: హైనా దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండాలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు మోహన్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్ద ఆవు, లేగ దూడను కట్టేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసే సరికి లేగ దూడ మృతి చెంది ఉన్నట్లు ఆయన తెలిపారు. లేగదుడ మృతికి హైనానే కారణమని బాధితులు తెలిపారు.

సమ్మెకు పలు సంఘాల సంపూర్ణ మద్దతు









నవ తెలంగాణ - సిద్దిపేట

కార్మిక సంఘాలు, రైతు సంఘాలు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండు వద్దగల అంబేద్కర్ సర్కిల్లో సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యుఎస్పిసి నాయకులు తప్పెట్ల యాదగిరి, ఎస్ కనకయ్య, టీ.రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ నేటి సార్వత్రిక సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్పీసీ) మద్దతు తెలియజేస్తుందని అన్నారు.కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు, మధ్యతరగతి, ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవనీ, ఉద్యోగ భద్రత లేదనీ, ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారనీ అన్నారు. గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదనీ, రాయితీ మొత్తాన్ని పెంచలేదనీ, అన్ని వస్తువులపై జీఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారనీ అన్నారు. రైతులు, కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని, రాయితీ పరిమితిని పెంచాలన్నారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎం కృష్ణ, మల్లయ్య, జనార్దన్ రెడ్డి, శివాజీ, కనకరాజు, కిష్టయ్య, లతీఫ్ , మనీష్ కుమార్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ- కొండపాక

కార్మికులు చేపట్టిన సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు పలికాయి. కొండపాక మండలం దుద్దెడలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రభాను సంపూర్ణ మద్దతు తెలిపి మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలు మధ్య తరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవని, ఉద్యోగ భద్రత లేదని పేర్కొన్నారు. కార్మిక సమస్యలతో పాటు ఆదాయపన్ను స్లాబులను సవరించాలని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మొత్తం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. ర్యాలీలు, ఆటో ర్యాలీ లు కొనసాగాయి. సాయిబాబా ఫంక్షన్ హాల్ , శివాజీ చౌక్ నుండి బసవేశ్వర చౌక్ వరకు రెండు వరసల ఆటోలు ర్యాలీ జరగడంతో నారాయణఖేడ్‌లో బందు ప్రభావం కనిపించింది. అధిక ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. జీతం రూ.26వేలు పెంచాలని కార్మిక చట్టాలను రద్దు చేయాలని రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు నిధులు కేటాయించాలని కూలి పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐపిఎఫ్ కల్పించాలని రవాణా రంగంలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులు బసవేశ్వర్ చౌక్ వద్ద, మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు , ఆర్టీవో కార్యాలయం ముందు స్కీం వర్కర్లు ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు మేస్త్రి కార్మికులు అడ్డమీది కూలీలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. సమ్మెకు సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్యం, బాబురావు, మోసప్ప కాన్షీరామ్, సంతోష్, రాజు, నాగేశ్వరి, శాంతమ్మ, వినా కుమారి, అనురాధ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా బొల్లారం మున్సిపల్ కార్మికులు సమ్మె చపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు ఆఫీసు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కనీస వేతన రూ.26,000 ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు, కార్మిక వ్యతిరేక విధానలాను ఉపసంహరించుకోవాలని కోరారు.

సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు

- నివేదికలు చదవగానే సభ నుండి వెళ్లిపోయిన వైనం
- తీరు మారకపోతే చర్యలు తీసుకుంటాం ఎంపీపీ అనిత శ్రీనివాస్, ఎంపీడీవో బాలయ్య.



నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు గైరాజరయ్యారు. హాజరైన కొద్ది మంది అధికారులు సైతం ఏజెండా చదవిన వెంటనే వెళ్లిపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారులు శాఖల వారీగా నివేదికలు సభా దృష్టికి తీసుకువచ్చి అధ్యక్షురాలు అనుమతి లేకుండానే నివేదిక అయిపోగానే అధికారులు వెళ్లిపోవడం గమనార్హం. సమావేశానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు మధ్య మధ్యలోనే సమావేశం నుంచి తరచూ బయటకు వెళ్ళిపోయారు. గమనించిన ఎంపీడీవో ఇది సరైన పద్ధతి కాదు సమావేశం ముగిసే వరకు ఎవరు బయటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. సమావేశంలో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీటీసీ యాదగిరి మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే నిర్వహిస్తున్నారని గతంలో ఇలాంటి పరిస్థితి లేదని ప్రభుత్వాలు మారగానే గ్రామాలలో ప్రజాప్రతినిధులు మారలేదని సర్పంచ్ల పదవీకాలం ముగిసినప్పటికీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పదవిలో కొనసాగుతున్నారని వారికి కచ్చితంగా సమాచారం ఇవ్వాలన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిందని దాని గురించి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు మండల పరిధిలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని అలాంటి షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రతి సమావేశంలో సభా దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పరిష్కారం కావడంలేదన్నారు. ,మద్యం, కల్లు దుకాణాలపై ఫిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచకుండా సదరు దుకాణదారులకు తెలియజేయడం వలన ఫిర్యాదు చేయడానికి కూడా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. అనంతరం ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలలో సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నారు. ఎండాకాలంలో విద్యుత్, నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ దివ్య, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, కో-ఆప్షన్ పర్వేజ్ ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా, మండల విద్యాశాఖ అధికారి నర్సవ్వ, ఎంపీటీసీలు లక్ష్మి, వెంకటయ్య, ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, ఏపీవో రాములు పాల్గొన్నారు.

జెఈఈ లో సత్తా చాటిన ములుగు గురుకుల బాలికలు

- 28 మంది బాలికలలో 11 మంది విద్యార్థినుల ప్రతిభ
- హర్షం వ్యక్తం చేసిన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కల్పన



నవతెలంగాణ- ములుగు.

దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ ఎన్ఐటీ, ఐఐఐటీ కళాశాలల్లో ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించిన అఖిల భారత ప్రవేశ పరీక్షకు సిద్దిపేట జిల్లా ములుగు గురుకులాల విద్యార్థినులు తమ ప్రతిభను కనబరిచి సత్తా చాటారు. 28 మంది విదార్థులకు గాను 11 మంది వినార్థులు ఉత్తీర్ణత సాధించారని ములుగు గురుకులం ప్రిన్సిపాల్ పి. కల్పన తెలిపారు. పేద, మధ్య తరగతి కి చెందిన విచార్థులు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జేఈఈ మెయిన్స్ 2024 సెషన్-1 ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఇతర కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాల్ని పొందామన్నారు.. వీరంతా జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. నిరంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణ వారి ప్రోత్సాహంతో విజయం సాధించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న వసతులు ఉపయోగించుకుని గొప్ప విజయాలను సాధించినట్లు తెలిపారు జేఈఈలో మంచి ఫలితాలను సాధించడంలో విద్యార్థుల కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. తమ అధ్యాపకుల చొరవతో రాష్ట్రస్థాయిలో మంచి పేరు గడించామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు.

విజయం సాధించిన విద్యార్థినిలు

వి.లావణ్య 95.95, బినీషా 88.77, సింధు భార్గవి 8.96, ఏ పావని 79.75, మీ హిమబిందు 74.5, సౌజన్య 73.76, బుస శ్రీనిధి 67.94, బి అరుణ 58.23, ఎస్ మహా శ్రీ 52.94, బి హరిక 56.88, పి తేజస్వి 55.59 మార్కులు సాధించారు.

మాడల్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -నంగునూరు



సేవాభావంతో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల పరిది లోని అక్కెనపల్లి మాడల్ స్కూల్లో సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే హాస్పటల్లో అందిస్తున్న వైద్య సేవలను పీఆర్వో పర్శరాములు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్లు, సురభి హాస్పిటల్ మర్కెటింగ్ ఇంచార్జీ చరణ్, డి. రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయం సాధించడం పట్ల హర్షం

నవతెలంగాణ -నంగునూరు

తెలంగాణ రాష్ట్ర స్థాయి పరీక్షలో నంగునూరు మండలం రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్ లెవెల్‌లో ద్వితయయ శ్రేణిలో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సన్మానం చేశారు. రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేష్ పాండే ఫౌండేషన్ అధ్వర్యంలో స్కిల్ ఇన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులను, ప్రధానోపాధ్యాయ్నులు కనకయ్యను సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. సెంటర్ ఎస్ఐవి టీచర్ గందమల యాదగిరిని, క్లస్టర్ హెడ్ సంతోష్, క్లస్టర్ ట్రైనర్ అనుపమ, టీచర్ శిల్పలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాజల చందు, కమాల్ షరీఫ్, ఈజారోద్దిన్ , విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు వదిలి శాస్త్రీయ వైఖరి అలవర్చుకోవాలి

- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై అపూర్వ రెడ్డి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మంత్రాలు చేతబడి మహిమలు బూటకమని విద్యార్థులు మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ వైఖరిని అలవర్చుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. సిద్దిపేట కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో మూఢనమ్మకాల నిర్మూలన- విద్య అవశ్యకత - మహిళల రక్షణ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమన్నారు. విద్యార్థి దశలోనే మూఢనమ్మక ాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై అపూర్వ రెడ్డి మాట్లాడుతూ దయ్యాలు, భూతాలు, మంత్రాలు నమ్మవద్దన్నారు. సైన్స్ పట్ల అవగాహన కల్గి ఉండి విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్‌తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం లాంటి అనేక మ్యాజిక్ షోతో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కవిత, అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: గజ్వేల్ లో నిర్వహించే రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ పంచమ వార్షికోత్సవానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ గజ్వేల్ గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. శుక్రవారం హైదరాబాదులోనివాసంలో పత్రిక అందజేసే ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో ఈనెల 18న నిర్వహించే ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కళ్యాణ మహోత్సవ వార్షికోత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం గణపతి పూజతో మొదలై మహా కుంకుమార్చనతో ముగుస్తుంది అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ప్రజాప్రతినిధులు అందరూ హాజరై ఎల్లమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, గౌడ సంఘం సీనియర్ నాయకులు పంజాల రాజు గౌడ్,నక్క రేగొండ,నాగరాజు,రమేష్,రాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

- డీఈవో శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- కొండపాక

ప్రాథమిక స్థాయి నుంచి ఆటపాటలతో కూడిన విద్య అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కుకునూరు పల్లి సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో జరిగిన ఆటల పోటీల బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా డీఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రావీణ్యాన్ని సంపాదించుకొని మన ప్రాంతానికి మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లలకు ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థికి వ్యాయామం, యోగా , కరాటే అవసరమని పేర్కొన్నాడు. కార్యక్రమంలో శ్రేయోభిలాషి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగతి విష్ణు మాట్లాడుతూ విద్యార్థి మూడు అంశాలలో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదువు సామాజిక సేవ రంగాలలో కూడా రాణించాలని తెలిపారు. పీఎస్ఆర్ సేవా ట్రస్ట్ అధినేత నరేందర్ మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి తో సమానమని ప్రతి అడుగు ఇంటి నుంచే ప్రారంభమగుతున్నదని ఆ అడుగులు ప్రపంచాన్ని చుట్టుముట్టే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. బిగ్ బాస్ స్టార్ ఫైమా, జబర్దస్త్ స్టార్ నూకరాజు చేసిన కామెడీ షో పలువురిని ఆనందపరిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, సెంట్ ఆన్స్ హై స్కూల్ కరస్పాండెంట్ చంటి, ప్రిన్సిపల్ సరోజినీ నాయుడు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

పోగొట్టుకున్న మొబైల్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెతికి వ్యక్తికి అప్పగించడం జరిగింది అని ఎస్సై అపూర్వరెడ్డి తెలిపారు. దుబ్బాక నివాసి అయిన శివకుమార్ తన మొబైల్ ఫోన్ ని ఎనిమిదో తేదీన సిద్దిపేట రూరల్ మండల పరిది లో ఇర్కోడ్ గ్రామం లో పోగొట్టుకున్నడు. వెంటనే పోలీసుల సమాచారం ఇవ్వడంతో మొబైల్ ఫోన్ ను సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెతికి శుక్రవారం అతనికి ఇవ్వడం జరిగిందని. అనంతరం వారు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల మొబైల్ ఫోను పడిపోయినట్లు అయితే వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు, జూదం, వంటి యువత చెడు మార్గంలో పోవద్దని ఆన్లైన్ మోసాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మోడీ పాలనపై కార్మికుల నిరసన

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మొత్తం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హెూరెత్తింది. ర్యాలీలు, ఆటో ర్యాలీ లు కొనసాగాయి. సాయిబాబా ఫంక్షన్ హాల్ , శివాజీ చౌక్ నుండి బసవేశ్వర చౌక్ వరకు రెండు వరసల ఆటోలు ర్యాలీ జరగడంతో నారాయణఖేడ్‌లో బందు ప్రభావం కనిపించింది. అధిక ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. జీతం రూ.26వేలు పెంచాలని కార్మిక చట్టాలను రద్దు చేయాలని రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు నిధులు కేటాయించాలని కూలి పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐపిఎఫ్ కల్పించాలని రవాణా రంగంలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులు బసవేశ్వర్ చౌక్ వద్ద, మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు , ఆర్టీవో కార్యాలయం ముందు స్కీం వర్కర్లు ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు మేస్త్రి కార్మికులు అడ్డమీది కూలీలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. సమ్మెకు సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్యం, బాబురావు, మోసప్ప కాన్షీరామ్, సంతోష్, రాజు, నాగేశ్వరి, శాంతమ్మ, వినా కుమారి, అనురాధ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



కాజిపల్లిలో సీఐటీయూ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ఖాజీ పల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల ఉండాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థలను కాపాడాలన్నారు. ప్రైవేట్ విధానాలు ఉపసంహరించాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలని,



కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా బొల్లారం మున్సిపల్ కార్మికులు సమ్మె చపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు ఆఫీసు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కనీస వేతన రూ.26,000 ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు, కార్మిక వ్యతిరేక విధానలాను ఉపసంహరించుకోవాలని కోరారు.

ఘనంగా తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శ్రీ తిరుమల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మాఘమాసంలో వచ్చే రథసప్తమికి తిరుమలస్వామి వేడుక బ్రహ్మోత్సవాలకు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. శ్రీ తిరుమల నాథ స్వామి గోదాలక్ష్మి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ మేరకు బ్రహ్మోత్సవాలకు భక్తులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొన్నారు. సాయంత్రం బండ్ల ఉరేగింపుతో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కల్యాణానికి విచ్చేసిన భక్తులకు, అధికారులకు, పాలకవర్గానికి రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలస్వామి దేవాలయం అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అనంతరం తిరుమలనాథ స్వామి వారికి శ్రీనివాస్ రావు, వెండిని బహుకరించారు. అలాగే చల్మెడ తిరుమల దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు.

వాహనాల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు

చల్మెడ గ్రామంలో జరిగే బ్రహోత్సవాలకు పోలీసు శాఖ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లకు డీఎస్పీ వెంకటరెడ్డి, సిఐ వెంకటేశం, రామయాంపేట సర్కిల్ ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ గౌస్ పర్యవేక్షించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, దేవాలయ ఈఒ మోహన్ రెడ్డి, ఎసిపి నర్సింహ్మారెడ్డి, శ్యామ్ రాజు, ఎల్లాగౌడ్, వడ్ల లక్ష్మి, తుమ్మల రమేష్, రాజిరెడ్డి, కాకి రాజయ్య, వెంకట రామ్మోహన్ శర్మ, నసీరుద్దీన్, పంజా మహేందర్, వినోద్, ఆకుల బాలయ్య, మోహన్ రెడ్డి ముత్యాల మధుసూదన్ రెడ్డి,ముత్యంరెడ్డి, ,సత్యనారాయణ రెడ్డి, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, శేఖర్, అధికారులు పాల్గొన్నారు.

సెల్ బె షోరూంను ప్రారంభించిన శ్రీముఖి



నవతెలంగాణ-చేగుంట

గ్రామీణ ప్రాంత ప్రజలు హైదరాబాదు లాంటి నగరాలకు వెళ్లకుండా సమీప మండల కేంద్రంలోని సెల్ బి షోరూం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ప్రముఖ సినీ నటి టీవీ యాంకర్ శ్రీముఖి అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్ బే షోరూంను ప్రముఖ సినీ నటి టీవీ యాంకర్ శ్రీముఖి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. షాప్‌లో ఉన్న ప్రతి సెల్ ఫోను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ చేగుంట లాంటి మూడో తరగతి పట్టణంలో కూడా సెల్ బె షోరూం ఓపెన్ చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. మొబైల్ హ్యాండ్ సెట్, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్, స్మార్ట్ టీవీలు, ల్యాప్టాప్‌లు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల వంటి అన్ని అవసరాలను తీరుస్తుందని పేర్కొన్నారు. శ్రీముఖిని చూడడానికి చేగుంట మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి షోరూం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరిని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో సెల్ బే షో రూమ్ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ సోము నాగరాజు, స్ట్రాటజీ డైరెక్టర్ నల్లచెరు సుహాస్, మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్, నల్లచెరు, సిబ్బంది. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జిన్నారంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-జిన్నారం : జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రూ.2.50 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పనులను శనివారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పనిలో ప్రధానంగా సీసీ రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే మండల పరిధిలోని ఖాజిపల్లి, దాచారం, నల్తుర్, మాదారం, కొడకంచి, శివనగర్, అండూర్, రాళ్లకత్వ, సొలక్‌పల్లి, ఊట్ల, మంగంపేట్, జిన్నారం, జగంపేట, వావిలాల, లక్ష్మి పతి గూడెం గ్రామాలలో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ విజ్ఞప్తి చేశారు.

శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నెలకొన్న శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మొదటి రోజున పుణ్యావచనం, చక్రతీర్థం, అభిషేకం, అలంకారం, నైవేద్యం, హారతి, గరుడ మహోత్సవం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రథసప్తమి సందర్భంగా అన్నదాన ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో తిరుమల స్వామి జాతర ఉత్సవాల్లో గత 13 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నదాన ప్రసాద వితరణ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సంవత్సరం కూడా అన్నదానం నిర్వహిస్తున్నామని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు అయ్యారని అన్నదానం సహకరించిన దాతలకు దాన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గందె లింగమూర్తి, సుధా మల్లేశం, చీకోటి వెంకటేశం, గందె రాములు, భూషణం, చేర్విరాల విజయ్ కుమార్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం తహశీల్దార్‌గా బిక్షపతి

నవతెలంగాణ-జిన్నారం : జిన్నారం మండల నూతన తహశీల్దార్‌గా బిక్షపతి శుక్రవారం జిన్నారం మండలం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రవికుమార్ యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లగా హైదరాబాద్‌లోని అంబర్పేట్ నుంచి బదిలీపై బిక్షపతి ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమన్వయంతో రైతు, ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు.

మున్సిపాలిటికి ట్రాక్టర్ బహుకరించిన అమెజాన్ పరిశ్రమ

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలో వివిధ అవసరాల నిమిత్తం అమెజాన్ పరిశ్రమ ట్రాక్టర్‌ను తమ సొంత నిధులతో సమకూర్చింది. బొల్లారం 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పి సంతోష లక్ష్మారెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో సంప్రదించి మున్సిపల్ పరిధిలో పలు అవసరాలకోసం ట్రాక్టర్ కావాలని ప్రతిపాదించారు. దీంతో అమెజాన్ పరిశ్రమ యాజమాన్యం సుమారు రూ. 8 లక్షలు వెచ్చించి ట్రాక్టర్ ను మున్సిపాలిటీకి అందించారు. పరిశ్రమ ఎండి శివ రావు, పరిశ్రమ ప్రతినిధి బి శేఖర్‌లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్ రెడ్డి, సంతోష లక్ష్మారెడ్డిలకు శుశుక్రవారం ట్రాక్టర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు, జెనెక్స్ పరిశ్రమ ప్రతినిది రాయుడు, పరిశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కొమురవెల్లి మల్లన్న హుండీ ఆదాయం రూ.1.15 లక్షలు

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్న ఆలయంలో శుక్ర వారం హుండీల లెక్కింపు ఆలయ ఈవో బాలాజీ ఆధ్వర్యంలో జరిగింది. 21 రోజులకు రూ 1,15,59,209ల నగదు, 115 గ్రాముల మిశ్రమ బంగారం, 10.100 గ్రాముల మిశ్రమ వెండి, 20 క్వింటాళ్ల బియ్యం, 12 విదేశీ నోట్లు వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ శ్రీనివాస్ ఆలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్,ఆలయ కమిటీ సభ్యులు, శివ రామకృష్ణ సేవ సమితి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి అసెస్మెంట్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని పదవ తరగతి ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులను ఇబ్రహీంపూర్ ప్రధానోపాధ్యాయులు లతాంబర్ రావు ఆధ్వర్యంలో చల్లా లక్ష్మణ్, బక్కప్పలు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని జెడ్పీహెచ్ఎస్, చందాయిపేట, రెడ్డిపల్లి, బోనాల్, పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్, ప్రాజెక్టు బుక్కులు, ఎగ్జామ్స్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోనాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మల్లారెడ్డి, ఈశ్వరయ్య, నరేందర్, నవిత, కనక లక్ష్మి, ఖాజా, సిఆర్పి సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు

వంటిమామిడి ప్రియా డైరీ మేనేజర్ నారన్న గారి రామ్మోహన్ రెడ్డి రూ.10 వేలు విద్యా వాలంటీర్ వేతనం కోసం గురువారం అందజేశారు. ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకొని నియమించుకున్న విద్యా వాలంటీర్ల వేతనానికి ఆర్థిక సాయం అందించాలని సర్పంచ్ భాగ్య భిక్షపతి రామ్మోహన్ దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి విద్యావాలంటీర్‌లకు రూ. 10 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణికి భిక్షపతి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజీమ్, రాజు, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్ పాల్గొన్నారు.

అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బిక్షపతి, ఎంపీడీవో అరుణలను మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ బృందం ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ వాతావరణంలో ప్రజా సమస్యల పరిష్కారం గ్రామాల అభివృద్ధికి అధికార బృందం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఇమామ్ నగర్ మల్లేష్, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేంద్ర గౌడ్, యువ నేతలు కోరబోయిన నరేష్, పల్నాటి భాస్కర్, ఎర్రవాలి ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.